# యం.బి.యస్. గారి

# యోగానుభూతులు

అనువాదము

**రాజశేఖరుని కృష్ణమూర్తి**

ప్రచురణ

**BHRIKTHA RAHITHA THARAKA RAJA YOGA**

**SAMACHARA KENDRAM**

**5-63, R.M.S. Colony, Tadepalli.**

**Guntur District - 522 501.**

**Ph : 08645 - 273740, Cell : 98495 30824**

**యం.బి.యస్ గారి యోగానుభూతులు**

– అనువాదము : రాజశేఖరుని కృష్ణమూర్తి

**మొదటి ముద్రణ** : 1983

**రెండవ ముద్రణ** : 2006

**కాపీలు :** 500

**లేజర్ టైప్ సెట్టింగ్**

శ్రీ గ్రాఫిక్స్, VJA. 98660 47485

**కాపీలు లభించు చోటు :**

- **యోగాస్కూలు**, పిడుగురాళ్ళ
- **పి.ఎస్.ఆర్. శర్మ**
  5–63, ఆర్.యమ్.ఎస్. కాలనీ,
  తాడేపల్లి, గుంటూరు జిల్లా – 522 501.
  ఫోన్స్ : 08645 – 273740, సెల్ : 98495 30824
- **ఆర్.కె. మూర్తి,**
  192, వాసవీ నగర్, సికింద్రాబాద్ – 15.

**స్పాన్సర్డ్ బై**

ఆర్. కె. మూర్తి యోగా ఫ్రండ్స్, సికింద్రాబాద్ – 15.

మాస్టర్.... నమస్కారమ్

## తొలి పలుకు

మానవజాతినుద్ధరించుటకు, సర్వ మానవులకు భూమిపై జీవించియుండగానే, ముక్తిని ప్రసాదించి వారిని సచ్చిదానంద స్వరూపులుగా, సత్య స్వరూపులుగా, నిత్యులుగా, అమృతులుగ తీర్చిదిద్దుటకు, ఆదివరబ్రహ్మము, తమిళనాడులోని కుంభకోణము పట్టణములో మాస్టర్ సి.వి.వి. (కంచుపాటి వెంకటరావు వెంకాసామి,రావు). 1868 ఆగస్టు, 4వ తేదీన భూమిపై అవతరించిరి. వారు 1910లో భృక్తరహిత తారకరాజ యోగమును స్థాపించి 752 మంది అనూయాయులను (మీడియమ్స్) చేర్చుకొని, 12 సంవత్సరములు యోగ లక్ష్యసాధనకై వారిచే అనేక సాధనలు చేయించి 1922 మే 12వ తేదీన పాంచభౌతికశరీరమును వదిలి, స్వనిర్మితమయిన తేజోరూపముతో, యోగకార్యక్రమమును కొనసాగించుచున్నారు.

వారి అనంతరము మీడియమ్స్‌లో ఒకరైన మైనంపాటి నరసింహంగారు (మాస్టర్ యం.యన్). ఒంగోలులో మాస్టర్‌గారి కార్యక్రమమును నడిపించిరి. వారు సత్యయోగమును పేర, ఈ నూతన యోగమునకు ఆంధ్రదేశమున బహుళ ప్రచారము కల్పించిరి.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 2

ఇట్లే కుంభకోణములో మాస్టర్ యన్.ఆర్.బి.వి. గారు, తిరుపతిలో గురుదేవులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు కూడా ఈ యోగవ్యాప్తికి బహుధా కృషి సలిపిరి. 1927లో యం.యన్.గారు ఒంగోలులో యోగాస్కూలు స్థాపించి, మాస్టర్ సి.వి.వి. కుంభకోణములో, మీడియమ్స్‌చే సాధన చేయించినట్లు, అన్ని కోర్సులను, క్రమ విధానములో, సాధకులతో చేయించిరి. వారు జీవించియుండగానే, తన తరువాత యోగ కార్యక్రమమును కొనసాగించుటకు తగిన ఏర్పాటు కావించిరి. తాను దీక్ష ఇచ్చిన సాధకులలో, మిక్కిలి పిన్న వయస్సులు, ఆధ్యాత్మికముగా ఉన్నతులు ఐన మారెళ్ల బసవ శేషగిరిరావు గారిని ఎన్నుకొని, తగు శిక్షణనొసగి, 1939లో పిడుగురాళ్లలో వారిచే యోగస్కూలును ప్రారంభింపచేసిరి. ఆ తరువాత కొద్ది కాలమునకే 1940 మార్చి 11వ తేదీన శరీరము చాలించిరి.

మాస్టర్ యం.బి.బియన్.గా ప్రసిద్ధినొందిన బసవశేషగిరిరావుగారు, 1939 నుండి 1960 వరకు, పిడుగురాళ్లలో యోగస్కూలును గురువుగారి అడుగుజాడలలో, మాస్టర్‌గారి గైడెన్స్‌తో ఆదర్శప్రాయముగా నిర్వహించిరి. ఆ స్కూలు ఇప్పటికిని అవిరళముగా కొనసాగుచున్నది.

మారెళ్ళ బసవశేషగిరిరావుగారు 1907 డిశంబర్, 2న కార్తీక శుద్ధ త్రయోదశినాడు, ఆదినారాయణ, నాగమ్మ

పుణ్యదంపతులకు జన్మించిరి. జన్మతః వీరు దైవగుణ సంపన్నులు, పరమ సాత్వికులు, ఉపనయననాంతరము ప్రతి దినము, సహస్ర గాయత్రి జపించెడివారు. వీరికి ఆ దేవి నిత్య ప్రసన్నము. అట్టి వీరు తమ 20వ ఏట 1927 మార్చి, 21వ తేదీన, ఒంగోలులో మాస్టర్ యం.యన్.గారి వద్ద చేరి అచిరకాలములోనే అత్యున్నత స్థితికి ఎదిగిరి. యోగములో చేరిన దాది వీరికి అనేకానేక దివ్యానుభూతులు కలిగెడివి. 1927 నుండి 1934 వరకు 'వీరు పొందిన అనుభూతులు వీరు తమ డైరీలో "మాస్టర్ అనగా ఎవరు"; పరిశీలన (గమనిక); మార్గ నిర్దేశకము (గైడెన్స్); అంతర్వాణి – అను శీర్షికలతో విపులముగా ఆంగ్లమున వ్రాసికొనిరి. వీనికి సంక్షిప్త అనువాదము 1983లో భృక్త పుస్తక రూపములో అచ్చొత్తించిరి. ఆ కాపీలు ఎప్పుడో అయిపోయినవి. ఇప్పుడు మాస్టర్ యం.బి.యన్.గారి శతజయంతి సందర్భముగా వారు తమ డైరీలో వ్రాసికొన్న వ్యాసములను యథాతథంగా, అనువదించి, సాధన మహాశయులకు అందించుచున్నాము.

ఇందలి విషయములన్నియు వారి స్వానుభవములు, సాధకునిగా గురువుగారి పర్యవేక్షణలో, అంచలంచలుగా ఎదిగి ఆధ్యాత్మికముగా ఉన్నత స్థితిని చేరుటకు వారవలంభించిన సాధనా విధాన సారాంశము. సాధకులు ఈ పుస్తకమును



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 3

ఒకసారికి నాలుగుసార్లు చదివి అందలి ముఖ్యాంశములను గ్రహించి, ఆచరించి, Identification with Master అనగా మాస్టర్‌గారితో తాధ్యాత్మ్యస్థితిని పొంది ధన్యులగుదురు గాక!

మాస్టర్ నమస్కారమ్.

ఇట్లు

సికింద్రాబాద్ మీ సాధక మిత్రుడు

7-11-2006 రాజశేఖరుని కృష్ణమూర్తి

మాస్టర్.... నమస్కారమ్

# యం.బి.యస్. గారి యోగానుభూతులు (1927 - 1934)

మారెళ్ళ బసవ శేషగిరిరావుగారు 1927, మార్చి 21న యోగంలో చేరిరి. వీరు కారణజన్ములు. నాడి గ్రంథములను బట్టి, వీరికి కుంభకోణములో కలిగిన అనుభూతినిబట్టి, ఒంగోలు మాస్టర్‌గారు తెలిపిన వివరములను బట్టి వీరు గత జన్మలో "వివేకానందస్వామి"యని తెలియుచున్నది. కనుకనే యోగములో చేరిన మొదటి రోజు నుండియే వీరికి మహత్తరమైన యోగానుభూతులు కలుగ నారంభించెను. వీరు సునిశితమైన పరిశీలనాశక్తి గలవారు 1927-34 ఏడు సంవత్సరముల కాలములో సాధకునిగా క్రమక్రమముగ నెదిగి, ఒంగోలు మాష్టర్‌గారి 'గైడెన్స్' (మార్గదర్శకత్వము)లో మాష్టర్‌గారితో 'తాదాత్మ్యము' (Identification) సాధించిన మహనీయుడు యం.బి.యస్. ఈ కాలములో వారికి కలిగిన అనుభూతులను వారి డైరీలో స్వీయచరిత్ర రూపములో దిగువ నుదహరించిన నాలుగు శీర్షికల క్రింద ఆంగ్లములో, అక్కడక్కడ, తెలుగు నుపయోగించి వివముగ వ్రాసికొనిరి.

1. మాస్టర్ అంటే ఏమిటి (ఎవరు)
   (Conception of MASTER)



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 4

2. Master's Guidance -
   మాష్టర్‌గారి మార్గదర్శకత్వము
3. పరిశీలన/గమనిక (Observation)
4. అంతర్వాణి (Inner Voice)

వీరి 'అనుభవములు', యోగసాధకులు సరియైన విధానములో యోగసాధన కొనసాగించి, ఉన్నతస్థితులు పొంది, తుదకు మాష్టర్‌గారితో (Identification) సాధించుటకు ఎంతయో తోడ్పడును. వారు ఆంగ్లమున వ్రాసికొనిన దానిని, భావప్రాధాన్యముగ తెనుగుచేసి ఈ అధ్యాయమున చేర్చడమైనది.

# మాష్టర్ అనగా ఎవరు?

## (Conception of MASTER)

మేము యోగములో చేరిన కొత్తల్లో కుంభకోణం మాస్టర్‌గారిని 'గురూజీ' అనే వాళ్ళము. ఆ రోజులు తలచుకొంటే చాలా విచిత్రంగా ఉంటుంది. సాధకులు మాస్టర్ (ఒంగోలు మాస్టర్‌గారు – మైనంపాటి నరసింహము పంతులుగారు) ప్రక్కనే కూర్చొని, సిగరెట్ తాగుతూ, ఆయన ముఖంముందే పొగవదులుతున్నారు. ఆయన కుర్చీ ప్రక్కన కూర్చొన్నా, ఆయన ఏమీ అనేవారుకారు. మాలో ఒకరిగానే మెలిగేవారు. సాధకులు ఈవిధంగా అతిచనువు తీసుకున్నా వారు మిన్నకుండేవారు. మందలించే వారు కాదు. ఎవరిష్టము వచ్చినట్లు వారు నడచుకొనేవారు.

నేను ఒంగోలు మాస్టర్‌గారి వద్దకు వెళ్లాలని సంకల్పించగానే, శరీరంలో ఒక విధమైన వణకు మొదలయింది. శరీరములో అనిర్వచనీయమైన, ఆనందదాయకమైన ప్రకంపనలు (Vibrations) బయలుదేరినవి. కొంచెము ఆదుర్దా, భయము కూడ కలిగినయి. 1927, మార్చి, 20 తేది రాత్రి గుంటూరు నుండి ఒంగోలుకు ప్రయాణమయినాను. ఒంగోలు సమీపిస్తున్న కొలది, శరీరంలో ప్రకంపనలు (అదరటం) యెక్కువయినవి. మనసులో ఆలోచనా తరంగములువ్వెత్తున లేచినవి. "పోయిన వెంటనే వారిని చూచిన తరువాత వారికి



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 5

యెట్లా నమస్కరించాలి" అని ఒక ఆలోచన. మరుక్షణమే "నరసింహముగారు చాల గొప్పవాడు." అనే భావన మనసులో గట్టిగా నాటుకొన్నది. ఒంగోలు చేరి వారింటికి పోయిన కొద్ది నిముషములకు "బసవదెవరురా?" అని పిలుపు వచ్చింది. వెళ్లి సవినయంగా నమస్కరించాను. నన్ను వారు ప్రక్కకు తీసికొనిపోయి "నేను కుంభకోణము మాస్టర్‌గారిని పరబ్రహ్మ స్వరూపముగా భావిస్తున్నాను. నీవు కూడ అదే భావముతో ప్రార్థన చేయవలసినది" అని చెప్పిరి. ఈ విధంగా కుంభకోణం మాస్టర్‌గారు ఆదిపరబ్రహ్మమనే, అత్యున్నత భావన నాలో పాదుకొనిపోయింది. మేము మా గురువుగారిని, పంతులుగారని, నరసింహంగారని, ఒంగోలు మాస్టర్ గారని అనే వాళ్ళము. కుంభకోణం మాస్టర్‌గారిని పరబ్రహ్మమని, స్వామివారని, గురువులు గారని చెప్పుకొనే వాళ్ళము.

కాలం గడుస్తున్న కొద్ది, గురువుగారి యందు గౌరవభావము అధికమయ్యెను. ప్రాక్టీసు సమయంలో కనబడు దృశ్యముల (Visions) ద్వారా, ప్రత్యక్ష అనుభూతుల ద్వారా, కలల ద్వారా, మాస్టర్‌గారంటే ఏమిటో తెలిసింది. దృశ్యములలో కుంభకోణం మాస్టర్‌గారు పెద్ద ఫొటోలో ఉన్న మాదిరిగా కనబడేవారు, మాట్లాడేవారు. వారి పెదవులు కదలుతుంటే, నాలో ఆలోచనలు (Thoughts, ideas) సూచనలు (Suggestions) ప్రతిఫలించి, ఆయన నిజంగా మాట్లాడినట్లు, నేను

విన్నట్లు ఉండేది. "మీడియమ్స్ (కుంభకోణము మాస్టర్‌గారి వద్ద యోగములో చేరిన వారు) నా అంత గొప్పవారు. "ఇనిషియేషన్" ద్వారా నేను వారిలో కరిగిపోయాను. అందుచే నేనే వారు వారే నేను. నరసింహం నా కుడి భుజం" అని చెప్పినట్లుండేది. "విజన్స్"లో కుంభకోణము మాస్టర్‌గారు, మీడియమ్స్‌గాను, మీడియమ్స్ మాస్టర్‌గారిలో ఐక్యమై మాస్టర్‌గారిగాను మారినట్లు కనబడేది. ఇలాంటి అనుభవముల ద్వారా 'నరసింహముగారు మహానుభావుడని, మేమందరము యోగంలో చేరటానికి కారణభూతుడని, పరబ్రహ్మ స్వరూపాన్ని చేరటానికి గురువుగారు ముఖద్వారం లాంటివాడని మనసులో దృఢపడింది. ఇలాంటి ఆలోచనలు అనేకమార్లు కలిగేవి. తరువాత అప్పుడప్పుడు అప్రయత్నంగా దానంతట అదే స్ఫురించి నట్లుండేది. అందువలన నేను నరసింహము గారిని 'గురువు' గారనే భావించేవాడిని, బయటికి మాత్రము "అయ్యా" అని పిలిచేవాడిని.

అప్పటి నుండి ''విజన్స్''లో ఎం.ఎన్.గారు ఆజానుబాహుడైన రూపంతో, దివ్యతేజస్సుతో, కరుణార్ద్ర దృష్టులతో, మందహాసము చేస్తూ నన్ను చూస్తున్నట్లు కనబడేది. కె.ఎం.గారు, శ్రీవారు, పరమాత్మ అని యం.యన్.గారు, ఒంగోలు మాస్టరని, గురువుగారని అనుకునేవాడిని. ఇలాంటి అనుభవాలతో కొంతకాలం గడిచిపోయింది. "విజన్స్"లో



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 6

కె.ఎం.గారు కనబడి "మీడియమ్స్ నా అంత గొప్పవారు. ఇనిషియేషన్ తరువాత, నా ప్రాణశక్తిని (చైతన్యశక్తిని) వారిలో ప్రవేశపెట్టినాను. వారిలో పనిచేయుచున్నది నేనే" అనే వారు. అందుచే, కాలం గడుస్తున్న కొద్ది నా అంతరంగంలో ఓ.యం.గారి యెడ మిక్కిలి గౌరవభావము నేర్పరచుకొంటిని. ఈ భావన బయటికి ప్రకటిస్తే ఇతరులు "బడాయి" అని అనుకొనుటకు వీలుండునుగదా! అందుకని, ఈ భావము నాలోనే ఉండేది. పై అనుభవాల వలన, 'మీడియమ్స్'ను మేము చాల గౌరవభావముతో చూచే వాళ్ళము. చక్కని అనుభూతులు, దైనందిన జీవితంలో కూడా "గైడెన్స్" – ఆ రోజులలో ఉండేవి. ఓ.యం.గారిని గురుదేవులుగ కె.యం.గారిని సర్వశక్తియుతుడైన పరబ్రహ్మముగా భావించేవాడిని. బజారులో నడిచిపోయేటప్పుడు కూడా విజన్స్ కనబడేవి. కె.యం.గారు తరచు కనిపించి "నేను యం.యన్. (ఒంగోలు మాస్టర్‌గారు) ఒకటేనని, నేనెల్లప్పుడు నీతోనే ఉన్నానని, నిన్ను గైడ్ చేస్తున్నానని ఎవరికి భయపడనవసరములేదని" ఏమో చెప్పినట్లుండేది.

ఒకసారి నరసరావుపేటలో ప్రాక్టీస్ అయిపోగానే నమస్కారంచేసి కళ్ళు తెరచి ఎదురుగానున్న కె.యం.గారి ఫొటోపై దృష్టి నిలిపాను. ఎంత విచిత్రము కె.యం.గారి ముఖంలో ఓ.యం.గారి ముఖ కవళికలు, ప్రత్యేకముగా

కనిపించేవారి మీసములతో సహా కనపడింది. అంతేకాదు కె.యం.గారు నన్ను చూచి చిరునవ్వుతో పలకరిస్తున్నట్లు గమనించాను. మరొకసారి కూడా యిలాంటి విజన్‌లో కె.యం.గారు ఓ.యం.గారు ఒకరిని చూచి ఒకరు నవ్వుకొంటున్నట్లు కనబడింది. వారిద్దరిది అవినాభావస్థితి. నేనీ విషయం ఎవ్వరికి చెప్పలేదు. క్రమంగా నాలో ఒక స్థిరభావన ఏర్పడింది. "నరసింహంగారిని కె.యం.గారు "ఇనిషియేట్" చేసారు. వారిలోని ప్రాణశక్తి కె.యం.గారిది. వారిద్దరికి తేడాలేదు. కె.యం.గారు, నా అంతటి వారినిగా చేస్తానని మీడియమ్స్‌కు వాగ్దానము చేశారు గదా! దృవనాడిలో కె.యం.గారిని గురించి "ప్రణత నిజజనాన్ స్వాత్మతుల్యాన్ కరోతి" అని చెప్పబడిన విషయము స్మృతి పథంలో మెదిలింది. ధృవనాడిలో వారిని గురించి తెలుపబడిన మిగతా విషయాలనుబట్టి యోగమును గురించి నాకు గల కొద్దిపాటి పరిజ్ఞానమునుబట్టి కె.యం.గారికి ఓ.యం.గారికి రూపంలో తప్ప తేడా ఏమీలేదనే నిర్ణయానికి వచ్చాను. ఒకసారి ఒంగోలులో, మిత్రులంతా కలిసి మాట్లాడుకునేటప్పుడు, యాదృచ్ఛికంగా ఓ.యం.గారు నవ్వటం జరిగింది. అదిగమించిన నాకు ఆశ్చర్యము కలిగింది. నాకు విజన్‌లో కె.యం.గారి ముఖములో, ఓ.యం.గారి ముఖ లక్షణములు



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 7

కనబడిన తరువాత వారు నవ్విన విధానమే ఇప్పుడు నేను గమనించినది.

"నాకు చాలా సంతోషము కలిగింది. ఈ రకంగా అనేకమార్లు జరిగింది. ఈ అనుభవాలద్వారా వారిద్దరు ఒకటేనని రూఢి అయింది. అప్పుడప్పుడు విజన్స్‌లో మొదట కె.యం.గారు కనబడేవారు. తరువాత రెప్పపాటు కాలంలో వారి రూపం మారిపోయి ఓ.యం.గారు కనబడేవారు. ఇద్దరూ ఒకటేకదా! అందుకే ఇలా కనబడింది అనుకొనేవాడిని. నేను ఎప్పుడు ప్రాక్టీస్‌కు కూర్చొన్నా మొదట కుంభకోణం మాష్టర్‌గారిని, ఆ తరువాత ఓ.యం.గారిని స్మరించేవాడిని. విజన్‌లో నేను కె.యం.గారి ముందు కూర్చొన్నట్లు అంతలోనే ఆ రూపం ఓ.యం.గారిగా మారినట్లు కనబడుతుండేది.

ఒకసారి గుంటూరులో ప్రాక్టీస్ సమయంలో కె.యం. గారిని స్మరించగా ఒ.యం.గారు కనిపించి, వారి రూపంలో కె.యం.గారు కనబడ్డారు. వెంటనే "ఏమి స్వామీ! నేను మిమ్మల్ని స్మరిస్తే, ఒ.యం.గారు కనబడటమేమిటి? నాకు సరాసరి (Direct) గా మిమ్ములను చూచే భగ్యము లేదా? అని అనుకొన్నాను. ఇంతకుముందు విజన్స్‌లో కె.యం.గారు కనబడినపుడు శరీరంలో తీవ్రమైన ప్రకంపనలు (వైబ్రేషన్స్), ఉద్రిక్తస్థితి (Tension) అనుభవమయ్యేవి. జనరల్ ప్రాక్టీస్ సమయంలో కూడా ఇలాంటి వర్కింగే ఉండేది కాని, అంత ఉధృతంగా ఉండేది

కాదు. కాలం గడుస్తున్న కొద్ది, విజన్‌లో కె.యం.గారి దర్శనము అయితే వర్కింగ్ తీవ్రత ఇంకా యెక్కువ కావటం గమనించాను.

1927–28లో కె.యం.గారు కనబడినపుడు జరిగిన వర్కింగ్ వేరు. 1930–31లో జరిగే వర్కింగ్ వేరు. వెనుకటికంటే Tension యెక్కువగా నుండుటమే కాక, తలతిరుగుచున్నట్లుండి, ఇక నేను ఆ రూపమును చూడలేను అని అనిపించేది. నేను కె.యం.గారిని స్మరిస్తే వారు నేరుగా దర్శనమివ్వక ఒ.యం.గారు మొదట కనబడటం ఏమిటి? అనే సందేహానికి జవాబు వచ్చింది. "నాయనా! నీవు నన్ను నేరుగా చూడజాలవు. ఒ.యం.ద్వారానే నీవు నన్ను బాగా చూడగలవు. బాహ్యరూపం వేరయినా ఒ.యం.లో నున్నది నేనే" అని నన్ను ఓదార్చే ధోరణిలో ఒ.యం.గారు కనబడటం, తరువాత నేను కె.యం.ను చూడవలెనని అనుకోగానే ఒ.యం.గారు కనబడటం, తరువాత కె.యం. ఆ తరువాత కె.యం., ఒ.యం. కలిసియున్న రూపం కనబడుతుండేది. ఈ అనుభూతులు కలిగిన తరువాత ఒ.యం.గారి పట్ల, నా ఆరాధనా భావము ఇంకా అధికమయింది. ఈ రకంగా ఒక్కొక్క స్టేజి దాటినపుడు, అప్పుడు కలిగే వర్కింగ్, Tension, ఇంకా తీవ్రంగా ఉండేవి. ఈ మాదిరిగా, 'మాష్టర్ గారంటే యెవరు' అనే అవగాహనలో స్పష్టత



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 8

ఏర్పడింది. ఇలాంటి అనుభూతులతో క్రమ వికాసం జరుగుతుంటే కాన్ఫరెన్స్‌లలో ఇంకొక విషయం గమనించాను. ఒ.యం.గారి ముఖంలో కె.యం.గారి ముఖకవళికలు కనబడేవి (Same of expression in O.M.'s Face in physical to that of K.M. was noticed) ఈ రోజులలోనే మరొక అనుభూతి.

ఇప్పటివకు నేను మాస్టర్‌గారిని నా హృదయంలో చూడగలుగుతుండేవాడిని.

మొదట అది ఊహ అని అనుకునేవాడిని. కాని ఆ అనుభూతి దృడపడే కొద్ది నిజముగానే వారు అక్కడ స్థిరంగా కూర్చొని ఉన్నట్లు నాకు బాగా తెలిసేది. ఇప్పుడు వారు నా హృదయంలో మాత్రమేకాక, మూలాధారంలో కాని, సహస్రారంలో గాని నా పైన కూడ కనబడేవారు. ఇలా కనబడేది కె.యం.గారే. అయితే కె.యం. గారు ఒ.యం.గా మారి ఒ.యం.గారి రూపమే స్థిరపడటం జరిగింది. క్రమేణ ఈ ఒ.యం. రూపము అధిక తేజోవంతముగా కనబడేది. అంతేకాదు కె.యం. గారు నా హృదయంలో కనబడే రోజులలో ఎలాంటి ఉధృతమైన (working) వర్కింగ్ జరిగేదో, అదే రకమైన వర్కింగ్ ఇప్పుడు కూడ జరగటం మొదలు పెట్టింది. ఈ

అనుభవాలకు తోడు, యోగ సిద్ధాంతమును గురించి స్పష్టమైన అవగాహన, దానికి అనుగుణంగా అనుభూతులు కలగటం – అన్నీ కలిసి మాస్టర్ గారంటే నేను ఏర్పరచుకొనిన అవగాహన (Conception) సరియైనదేనని రుజువయింది.

ఇప్పుడు నా సాధనాక్రమంలో ఒక మార్పు వచ్చింది. నేను గురువుగారికి ఏ సేవ చేస్తున్నా, ఆ సేవ K.M. గారికే చేస్తున్నానే భవన అలవాటు చేసుకొన్నాను. నమస్కారము చేసినా, విసనకర్రతో విసిరినా, పాదములు తాకినా, నేను K.M. గారినే సేవిస్తున్నానని అనుకునేవాడిని.

మళ్ళీ వెనుకటి సంగతులు జ్ఞాపకానికి వస్తున్నవి. 1927లో నేనొకసారి K.M. గారిని చూడవలెననే సంకల్పముతో ప్రార్థన చేశాను. "ఇప్పుడు కాదు కొంతకాలము తర్వాత" అని జవాబు వచ్చింది. తరువాత నేనా విషయము పూర్తిగా మరచిపోయాను. ఆ తరువాత ఎప్పుడో ఒకసారి సి.వి.వి. గారు విజన్‌లో కనబడ్డారు". వారి చుట్టు అనంతమైన తేజోరాశి. నాలుగు దిక్కుల అవధులులేని అనంతాకాశము. (No Horizon to the Field of vision) అత్యంత తేజస్వరూపము. వారి ఉదరంలో నేనున్నాను. ఈ దృశ్యము చూడగానే దిమ్మ తిరిగినట్టయింది. వారిని చూచిన మరుక్షణంలోనే విజన్‌లో కూడ ఆ రూపమును నేను చూడలేననిపించింది.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 9

విజన్‌లోను బాహ్యంగా కూడ నా శరీరం ముందుకు వరిగిపోతున్నది. వెంటనే ఇలా ప్రార్థించాను "స్వామీ! నేను మిమ్ములను చూడచాలని స్థితిలో కన్పించి లాభమేమిటి" వెంటనే వారి నుండి ఒక సూక్ష్మాతి సూక్ష్మమైన తీగలాంటి కిరణము నా కంటిలోనికి ప్రవేశించింది. ''హితు''లో ఏదో తెరచుకొన్నట్లయింది. తద్వారా ఆ దివ్య తేజోరూపమును చూడగలిగాను. తల దిమ్ముపోయి విజన్ పూర్తి అయింది. ఆ తరువాత ఎప్పుడో 2, $2^1/_2$ గంటలకు స్పృహ వచ్చింది.

1928 ఆగస్టులో మరియొకమారు విజన్‌లో వారి దర్శనము అయింది. ఈసారి వారి రూపము ఎంత తేజోవంతమంటే నేను వారి తలపై, వెంట్రుకనుకూడ చూడలేకపోయాను. (I was not able to see one stalk of hair on the head of K.M.) తిరిగి మునుపటివలె ప్రార్థించాను. దాని ప్రకాశము, తేజస్సు, నడివేసవిలో మిట్టమధ్యాహ్నము వెలిగే ప్రచండ భానుని తేజముకంటె వేయి రెట్లు అధికంగా తోచింది. ఈ అనుభవాల ద్వారా K.M. గారు, O.M. గారిలో ఉన్నారని, వారిని మనము O.M. గారి ద్వారానే చూడగలమని తెలిసింది.

ఆ తరువాత వర్కింగ్‌లో మరియొక మార్పు వచ్చింది. హృదయములోను, సహస్రారము మొదలగు స్థానములలో

కనబడే మాస్టర్‌గారి రూపము అత్యంత తేజోవంతమై, విజన్స్‌లో నేను మాస్టర్‌గారి రూపము చూచినప్పుడెట్లు కనబడెనో దాదాపు అంతే ప్రకాశవంతముగ కనబడనారంభించెను.

ఒకసారి నా హృదయంలో ఒంగోలు మాస్టర్‌గారి రూపము ఒక 'డోమ్'గా మారి దాని మధ్య కుంభకోణం మాస్టర్‌గారి రూపము గోచరించెను. మరలా ఆ రూపము మార్పుచెందుతూ, తుదకు ఆ రెండు రూపములు కలిసి ఒకటయ్యెను. అప్పుడు మిత్రులమంతా ఒంగోలులో 'గంగావతరణము' ప్రాక్టీసు చేస్తున్నాము. విజన్‌లో హయ్యర్ ప్లేన్స్ నుండి శక్తిధార (flow) O.M. గారి లోనికి ప్రవేశించి వారి శరీరములోని ప్రతి అణువు నుండి నాల్గు వైపుల తేజః ప్రసారము జరుగునన్నట్లు కనబడింది.

అప్పుడప్పుడు ఒక (Peculiar) అసాధారణమైన వర్కింగ్ జరిగేది. ఆ సమయములలో మాస్టర్ (O.M.) గారి యందు నాకుగల విశ్వాసమును (Confidence) ఛిన్నాభిన్నము చేయు ఆలోచనలు "విజన్స్" వచ్చేవి. ఇవి మాస్టర్‌గారిని "మానవ మాత్రునిగ" చిత్రించెడివి. (Picturing him Purely in Physical asprect). వెంటనే నాకు ఇలా వినిపించింది.

"సి.వి.వి. అనే ప్రిన్సిపుల్ O.M. గారిలో పని చేస్తున్నది. బాహ్యరూపము ముఖ్యముకాదు, ఆంతర్యమే



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 10

ముఖ్యము. వారిలోని మాస్టర్ తత్వమే ప్రధానము. ఆది నుండి బయలుదేరిన ప్రాణశక్తి (flow) M.N. లిమిట్ (శరీరము) దాకా ప్రవహించుచున్నది. సి.వి.వి.గారి వరకు వచ్చినప్పుడు అది సి.వి.వి. "ఫ్లో". ఇప్పుడు లిమిట్ M.N. కనుక ఇది యం.యన్. సి.వి.వి. ఫ్లో (M.N. C.V.V. flow) M.N. flow అని కూడ అనవచ్చు. ప్రస్తుతం ఈ "ఫ్లో" యొక్క Limit (లిమిట్).... రూపము యం.యన్.గారు కనుక యం.యన్.గారి చర్యలు (Actions) మాస్టర్ (K.M.) గారి చర్యలే.

ఈ విషయము తెలియక, కొందరు ఓ.యం.గారిని అపార్ధము చేసుకొంటున్నారు. యం.యన్.గారు సి.వి.వి. గారితో తాదాత్మ్యము (ఐడెంటిఫికేషన్) చెందినపుడు ఇలాంటి ఆలోచనలకు తావెక్కడిది? సందేహాలకు తావీయవద్దు. ఈ సత్యాలన్ని నాకు అనుభూతమయ్యే రోజు వస్తుంది.

ప్రతిది నీవు స్వానుభవంగా తెలిసికొంటావు. భయపడవద్దు. వెనుకాడవద్దు. అపోహాలకు తావీయవద్దు. (No Fear, No Shrinking, No mis-understanding) హయ్యర్ వర్కింగ్ ఇచ్చే గైడెన్స్‌కు కాస్తన్నా విలువ ఇవ్వు (Give little Credit to Guidance of Higher working) కనీసము కొంతకాలము వేచి చూడు" ఆ రోజులలో ఆ రకమైన ఆలోచనలు

విజన్స్ వస్తే, ఈ రకమైన వివరణ (Explanation) రావటం జరుగుతుండేది. అందువల్ల కె.యం. ఇక్కడే మాతో యం.యన్.గారి రూపంలో మసలుచున్నారని, యోగసిద్ధి కొరకు, కార్యక్రమాన్ని ముందుకు నడిపించుకొని పోవుచున్నారని, కొత్తకొత్త డైనమోలను (సెంటర్లను) భూమిపై ఏర్పాటు చేసుకుంటున్నారని నాకు నిశ్చయంగా అవగతమయింది.

ఈ రకమైన వర్కింగ్ కొంతకాలము సాగింది. ఒకరోజు మా గురువుగారు (ఓ.యం.) నా హృదయంలో కనిపించారు. వారి రూపం అత్యంత తేజోవంతమయి, తేజోరాశియై భూమండలాకారమై నా శరీరమంతా నిండిపోయింది. ఇదేంటి? ఇలా ఎందుకు జరిగింది? అనే ఆలోచన రాగానే "భౌతిక శరీరమును గురించిన ఆలోచన అనవసరము. అది ఆత్మ సంతృప్తిని కలిగిస్తే కలిగించవచ్చు. కావలసినది ఇప్పుడు నీలో పనిచేసిన "ప్రిన్సిపుల్" ఇదే నీవిపుడు గమనించినది. మరి యొకసారి ఇంకొక విజన్" అన్ని ప్లేన్స్ మానవ రూపంపై ఆవరించియున్నవి. ఇవే నీలో కూడా ఉన్నవి. ఆది (Origin) పైన ఉన్నది. నీలోను ఉన్నది. వర్కింగ్ ఆది నుండి ప్రారంభమయి భౌతికము (Physical) వరకు వచ్చింది. అప్పటినుండి మాస్టర్‌గారంటే ఆది (Origin) అనే భావన కలిగింది.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 11




వైబ్రేషన్స్ ఫిజికల్ మాస్టర్ అనగా నాలోని (origin) నుండి బయలుదేరేవి. నాలో జరిగే వర్కింగ్‌ను ఇంకా విశ్లేషించి చూడగా, వైబ్రేషన్స్ ఒక ప్రత్యేకమైన రూపము నుండి రానవసరము లేదు. తృప్తి కలుగుటకై మాస్టర్‌గారి రూపము కనపడవచ్చు. జనరల్ ప్రేయర్, స్పెషల్ ప్రేయర్స్ చేసేటప్పుడు ఈ విషయము అనుభవ పూర్వకముగా తెలిసింది. వైబ్రేషన్స్ బయట ఫిజికల్ మాస్టర్ (ఓ.యం.) గారి నుండి, నాలోని 'ఆరిజిన్' నుండి ఒకేసారి బయలుదేరి, ఒకేసారి నా స్థూలశరీరాన్ని తాకేవి. ఇంకొకసారి ఒక విజన్, ఆ దృశ్యమును విశదీకరిస్తూ Thought (ఆలోచన) ఒకేసారి అనుభూతమయింది.



M.N. - మైనంపాటి నరసింహంగారు, ఫిజికల్ మాస్టర్

M.B. - M. బసవశేషగిరిరావు, మీడియం Friend

$O_1$ - ఆరిజిన్, ఆది, ఆది పరబ్రహ్మస్థితి

$O_2$ - ఆరిజిన్, M.B.S. లోపలి ఆరిజిన్

హయ్యర్ ఆరిజిన్ నుండి బయలుదేరిన శక్తి తరంగములు ఫిజికల్ మాస్టర్ గుండా M.B.S. అనే మీడియమును తాకుచున్నవి. అదే సమయములో M.B.S. మీడియములోని Origin నుండి కూడా Vibrations start అయి మీడియం స్థూల శరీరమును తాకుచున్నవి. ఈ 'విజన్'లో పై దృశ్యము కనబడిన తరువాత అనేక ఆలోచనలు ఈ క్రింది అంశములను విశదీకరిస్తూ సాగినవి.

1) మాస్టర్ – మీడియమ్ (సాధకుడు) వారి అనుబంధము

2) మీడియం friend చే ఆరిజిన్ వర్కింగ్ అనుభవపూర్వకముగా తెలిసికొనుట (Realisation of Origin by Medium friend)

3) స్వచ్ఛమైన కటకము (Pure lens)

4) ఫిజికల్ మాస్టర్ (స్థూల శరీరముతోనున్న గురువు) యొక్క ప్రాముఖ్యత



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 12

5) మాస్టర్‌గారికి మీడియమ్‌నకు కల శక్తివంతమైన (Dynamic) సారూప్యము (Identity)

6) సద్గురువు (Capable Master) వారిపై సానుభూతి, సదవగాహన కల మీడియం (సాధకుడు)

7) నిస్తబ్ధత – చైతన్యము (Passivity and Activity)

ఈ రకంగా అనేక అనుభూతుల ద్వారా మాస్టర్‌గారంటే ఎవరో (Conception of MASTER) ఒక అవగాహన క్రమక్రమంగా Develop అయి తుదకు స్థిరత్వము సంతరించుకొన్నది. ఆఖరున మాస్టర్‌గారి నుండి ఈ సలహా వచ్చింది. మాస్టర్‌గారి యందు అచంచలమైన విశ్వాసము (Confidence) కలవారిని, ఆ ఆరిజినే (ఆది పరబ్రహ్మము) ముందుకు నడిపించుకొనిపోతాడు. వాని (Development) ను వారే స్వయంగా చూచుకొంటారు.

భారతంలో ఒక కథ ఉన్నది. ఏకలవ్యుడు ద్రోణాచార్యుల వారి ప్రతిమనే గురువుగా భావించి, విలువిద్య నభ్యసించి అర్జునునికంటె మిన్నయైన ధనుర్ధారిగా రూపొందాడు. ప్రాణంలేని విగ్రహాన్ని గురుభావంతో అర్చించి, అంతటి ఉన్నతస్థితిని పొందటానికి అవకాశమున్నపుడు, ఒక

మహానుభావుని (స్థూలశరీరంతో వున్న గురువుగారిని) ఆదిపరబ్రహ్మముగా తలచి సాధన చేస్తే ఎంత మహత్తర ఫలితము చేకూరునో చెప్పవలసిన పనిలేదు. మాస్టర్‌గారిని గురించి చెప్పాలంటే ఎన్నో, ఎన్నో ఉన్నవి. అవి చెప్పేవికావు. నావరకే పరిమితము.

నాకు వచ్చిన విజన్స్, ఆలోచనలు ఊహాజనితాలు కానే కావు. నాకు సంబంధించినంతవరకు పరమసత్యాలు. అయితే వీనిని మాటల రూపంలో పెట్టటానికి వీలుకాదు. ఎవరికి వారు స్వానుభవం మీద గ్రహించవలసినదే.

ఇట్లు నేను యోగములో చేరినప్పటినుండి Develop అవుతున్న కొద్దీ మాస్టర్‌గారిని గురించి ఒక్కొక్క stage (స్థితి)లో ఒక ప్రత్యేక భావన, ఒక ప్రత్యేకమైన వర్కింగ్ జరిగి, Further development కు దోహదపడేవి. మాస్టరుగారిని సరిగా అర్థము చేసుకోవాలంటే, అంతర్‌దృష్టి, పరిశీలన అవసరము.

కనుక తనలో జరుగు మార్పులను గమనిస్తూ తనలోని మాస్టర్‌గారిని రియలైజ్ చేయటమే (అనుభవపూర్వకంగా తెలిసికొనటమే) Self Relisation (ఆత్మానుభూతి) (ఆత్మ సాక్షాత్కారము).

మాస్టర్ నమస్కారమ్



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 13

# మాస్టర్‌గారి గైడెన్స్ (మార్గ నిర్దేశము)

యోగములో చేరినప్పటినుండి మాస్టర్‌గారు (ఒ.యం.) మమ్ములను యెలా గైడ్ చేశారో తలచుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. అయితే వారి "గైడెన్స్"ను అర్థము చేసుకోవాలంటే సునిశితమయిన పరిశీలనా శక్తి కలిగి యుండాలి. మొదట మేము వారి దగ్గరకు వచ్చినపుడు ఏ స్థితిలో నున్నామో, ఇప్పుడు ఆధ్యాత్మికంగా ఎంత ఎదిగామో తలుచుకుంటే యిదంతా అద్భుతంగా తోస్తుంది.

ఆ రోజులలో సాధకులు గురువుగారితో తమ ఇష్టము వచ్చిన విధంగా నడుచుకునేవారు.

వారి ప్రక్కనే వారితోపాటు కుర్చీలో కూర్చొనటము, సమీపములో నిలబడి సిగరెట్లు కాలుస్తూ, పొగ వారి ముఖంమీద వదలటము, వారు పేపరు చూస్తుంటే అరమరిక లేకుండ వారిమీదికి వంగి పేపరు చదవటము, ఇలా వారంటే లెక్క లేకుండా, సభ్యత, సంస్కారము లేకుండా నడచుకొనేవాళ్ళు.

వారిని తమలో ఒకరిగ భావించి ఆషామాషీగా ప్రవర్తించేవారు. మరి ఇప్పుడో!

మాస్టర్‌గారు ఫలానా రైలుకు ఒంగోలు నుండి వస్తున్నారని తెలిసి తెలియక ముందే, క్షణాలలో ప్రక్కవూరిలో

మిత్రులకు కబురందేది. మాస్టర్‌గారికి ఆదరంగా స్వాగతం చెప్పటానికి, (రిసీవ్ చేసుకోడానికి) అమితోత్సాహముతో స్టేషనుకు వస్తున్నారు.

ఎంత మార్పు?

వారెప్పుడయినా, ఎవరినయినా, ఏ విషయంలో నయినా మందలించటం కాని ఇలా నడుచుకోవాలని చెప్పటం కాని చేసేవారు కారు. అప్పుడు అంతే, ఇప్పుడూ అంతే!

ఇలాంటి విషయాలు వారికి పట్టవు. సాధకులకు వారి యెడల నున్న భావము ననుసరించి, వారు తండ్రిగా, సోదరునిగా, తన తోటివానిగా, ప్రియమిత్రునిగా, శ్రేయోభిలాషిగా, అవసరమయినచో ఒక కఠోర సైనాధ్యక్షునిగా సమయాన్నిబట్టి, సందర్భాన్నిబట్టి మిత్రులను గైడ్ చేసేవారు. వారి గైడెన్స్‌ను గురించి చెప్పాలంటే చాలా వుంది. అది అనుభవ పూర్వకముగా తెలుస్తుంది.

మేము గురువుగారి వద్దకు పోకముందు గురువుగారి ''శక్తి'' (ఎనర్జీ) వచ్చుచున్నది. గురువుగారి ''శక్తి'' పనిచేయుచున్నది అని అంటూ వుండేవాళ్ళము. తరువాత వారు మాకు యీ విషయములో సరియైన అవగాహన కలిగించారు.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 14

"మీరు గ్రహించేది (రిసీవ్ చేసేది) శక్తి కాదు. అది మాస్టర్‌గారి 'కరుణ'. నిజంగా మాస్టర్‌గారి శక్తి మనలో ప్రవేశించి వర్కుచేస్తే మన శరీరాలు తట్టుకోగలవా?"

నేను వారి వద్దకు వెళ్ళకుముందు 'గాయత్రి' జపం చేసేవాడిని. వారు ఈ విషయం తెలిసికొని సంతోషించారు. అయినా మా మొదటి కలయికలోనే వారు నన్ను ప్రక్కకు తీసుకొనిపోయి, ముందు ముందు యోగసాధకునిగా కె.యం.గారి యెడ సేవలందించవలసిన దృక్పథమేదో వివరించారు.

"నేను సి.వి.వి.గారిని పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తున్నాను. నీవు కూడా అదే భావనతో ప్రార్ధన (సాధన) చేయవలసినది". నేను ప్రతిరోజు శ్రద్ధగా చేసికొను 'గాయత్రి' జపము మానుకొనుమని అన్యాపదేశంగా నాకు చెపుతున్నారేమో అని అనుకున్నాను. వారు నా మనసులోని ఆలోచన గ్రహించి "నిన్ను ఆపమని ఎవరన్నారు. దానంతట అదే ఆగే పరిస్థితి వస్తే, దానికై నీవు చింతించవద్దు" అన్నారు. ఎప్పుడు, ఎవరిని, ఏవిధంగా గైడ్ చేయాలో 'గురువు'గా వారికే తెలుసు. వారు ఆదర్శ గురువులు.

మొదట్లో, ప్రార్థనా సమయములలో అవయవముల కదలికలు (Bodily movements) యోగాసనాలు, వ్యాయామాలు (Exercises) వచ్చేవి. అదునెరిగి గింజ వేసినట్లు, తగు సమయంలో సరియైన సూచన ఇచ్చి వదిలేవారు. శరీర చలనములు బాగా వచ్చే రోజులలో వారి సలహా ఇలా ఉంది. "ఇకముందు శరీర చలనాదులతో అవసరము లేదు. వానివలన, అనవసరంగా శక్తి వృధా అవుతుంది. అయితే సాధ్యమైనంతవరకు వానిని సర్దుకు పోవాలి (Contain). ఒకప్పుడు 'ప్రార్థనలలో శరీర అవయవములను ఇష్టము వచ్చినట్లు వదలండి' అని చెప్పినది వారే. మరి ఇప్పుడు ఇలా అంటున్నారేమిటి? "ఆ స్టేజి అది. ఈ స్టేజి ఇది. ఇదే డెవలప్‌మెంటు. శక్తిని మనలోనే నిక్షిప్తము చేసికోవాలి. వృధా చేయకూడదు" అని సమాధానము. మాస్టర్‌గారు మరొకసారి ఇలా చెప్పారు. ''ప్రాక్టీసులో మనసును దేనిమీద కేంద్రీకరించవద్దు (Concentrate). మనసును దాని ఇష్టము వచ్చినట్లు పోనీయండి" కొంతకాలము తరువాత ఇచ్చిన సలహా వేరుగా నున్నది. "జనరల్ ప్రేయర్ ఉచ్చరించినపుడు మనసును ఆ ప్రార్థనపై (భావము) నుంచుడు. తరువాత నీలో ఏఏ కేంద్రములలో (Centres) వర్కింగ్ జరుగుచున్నదో పరిశీలించండి" శరీరంలోని వర్కింగ్‌ను పరిశీలించు కొనండి



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 15

అని చెప్పినపుడు, అంతకుముందు మనసును స్వేచ్ఛగా వదలండి అని చెప్పినది పాటించనక్కరలేదన్నమాటే గదా. ఇలా కాలం గడుస్తున్నకొద్దీ సాధకుల development (డెవలప్‌మెంటు)ను బట్టి తగు సలహాలను వారిచ్చేవారు.

మాకు తరచుగా 'విజన్స్' (ప్రార్థనా సమయములలో మనకు కనిపించు దృశ్యములు) ఆలోచనలు (Thoughts) వస్తుండేవి. మేము వాటిని కరెక్టుగానే భావించి, అనుసరించేవాళ్లము. ఒక సందర్భంలో మాస్టర్‌గారు ఇలా అన్నారు.

"మీ ప్రమేయం లేకుండా వచ్చే విజన్స్, ఆలోచనలు అన్నీ కరెక్టు అనే అనుకోవద్దు. అన్నీ సత్యములనలేము, కొన్ని కావచ్చు. ఇలా వచ్చేవి కొన్ని అటు కొన్ని ఇటు ఉంటాయి. తరువాత వీనిలో కొన్ని సత్యములని తేలుతాయి. అయితే అన్నీ మాత్రము కాదు. అవి నిజమయినపుడు పొంగిపోయి విర్రవీగటం. నిజము కానపుడు క్రుంగిపోవటం కూడదు. ఆ వచ్చిన వాటిని అలా వుంచు. వాటి విలువ వాటికున్నది. ఇదంతా 'లోయర్ ప్లేన్' (Lower Plane) వర్కింగ్. ఒకవేళ దూకమని వస్తే మేడపైనుండి క్రిందికి దూకవద్దు. 'దూకించు' అనే దృక్పథం (attitude) ఉండాలి."

ఇంత శ్రద్ధగా గైడ్ చేస్తున్నా, కొందరు మిత్రులు యోగాన్ని, మాస్టర్‌గారిని విమర్శించేవారు. నిజానికి మన పొరబాట్లకు యోగమెలా కారణమవుతుంది? ఎవరెవరికి, ఎప్పుడు, ఏ స్థితిలో, ఎలా గైడ్ చేయాలో అట్లా చేస్తూ, మాస్టర్‌గారు మమ్ములను సాధనాక్రమంలో ఉన్నతస్థితికి తీసికొని వచ్చేవారు. ఎప్పుడు ఎవరిలో ఏ మార్పు తీసికొని రావాలి, ఎవరితో ఎలా ప్రవర్తించాలి, మిత్రుల మనస్తత్వమును బట్టి ఎవరిని కౌగలించుకోవాలి, ఎవరిని దూరంగా ఉంచాలి; (అలా ఉంచినా కూడా వారి ఉన్నతికి ప్రార్థన చేస్తూ ఉండేవారు) అని గమనించి అట్లా చేస్తూ, రోగికి సరియైన మందు, సకాలములో తగు మోతాదు (dose) ఇచ్చినట్లు, మిత్రులు శారీరకంగా (Physically) మానసికంగా (Mentally) ఆధ్యాత్మికంగా (Spiritually) 'డెవలప్' కావటానికి అనువైన విధానంలో వారు సలహాలు ఇచ్చేవారు. సాధకుల దైహిక మానసిక స్థితులను బట్టి సలహాలు మారుచుండెడివి. ఎప్పుడయినా ఎవరైనా High energy కి (ఉధృతమైన కరుణా ప్రసారానికి) తట్టుకోలేరేమో అని 'M'కి తోస్తే ఉచిత రీతిని చక్కగా గైడ్ చేసేవారు. మృదువుగా, మనసు నొప్పించకుండా నచ్చచెప్పేవారు. మిత్రుల Welfare



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 16

(యోగక్షేమము) కొరకు, తగిన సహాయము చేయుచూ, ఇతరులచే కూడ సహాయము చేయించేవారు.

ఈ విధంగా కొంతకాలం గడచింది. ఇక Special Courses (స్పెషల్ కోర్సులు) మొదలుపెట్టే సమయము వచ్చింది. ఈ సందర్భములో కూడ ఎవరికి ఏ కోర్సులు ఎప్పుడు ఇవ్వాలో, ఎవరు కోర్సులు చేసినపుడు కలిగే Tension (ఒత్తిడి)కు తట్టుకొని నిలవగలరో గ్రహించి, తగిన రీతిని Guide చేసిన మహనీయుడు ఆయన.

నేను యోగంలో చేరిన మొదటిరోజుననే (21-3-1927) మాస్టర్‌గారు నన్ను ప్రేయర్ హాలులోనికి తీసికొని వెళ్లి మాస్టర్ సి.వి.వి.గారి ఫోటోకు నమస్కరించమని చెప్పారు. అప్పుడు నాకు కలిగిన విజన్‌లో కె.యం.గారు కనబడి "నీకు మేలు కలుగుతుంది నన్ను వదలవద్దు" అన్నట్లు మనసుకు తోచింది. మరుసటిరోజు గురువుగారు, కె.యమ్.గారంటే ఎవరో తెలియచేశారు. కాని తనను గురించి ఏమియు చెప్పలేదు. వారన్నది ఒక్కటే "నీ చుట్టు ఏమి జరుగుచున్నదో జాగ్రత్తగా గమనిస్తూ ఉండు, ఇతరులతో వాదానికి దిగవద్దు" అనేవారు. ఏ విషయంలోనైనా వారిని వివరణ (Explanation) కోరితే నీకు నీవే తెలసికొనగలవు. అర్థం చేసుకో. దానంతట అదే

నీకు తెలిసే స్థితి వస్తుంది. సహనముతో వేచి యుండు" అనేవారు. యోగంలో చేరిన ప్రారంభ దశలో ప్రాక్టీస్ చేసే సమయములోనూ మిగతా సమయములలోను పైన ఒక లెవల్లో కె.యమ్.గారు కనబడి "బాబూ! నేను ఎల్లప్పుడు నీతోనే ఉన్నాను. నేను నిన్ను కనిపెట్టుకొని ఉంటాను. భయములేదు." ("I am always with you. I watch over you, dear boy Don't fear") ఎప్పుడయినా నిరుత్సాహంగా ఉన్నప్పుడు అలా కనబడి ఓదార్చేవారు.

సూచనల ద్వారా వారు నన్ను గైడ్ చేసేవారు. (By suggestion, He used to Guidence). వారెప్పుడు నాతో ఉన్నట్లు అనిపించేది. రూపంతో లేకున్నా వారెప్పుడు నాతో నావద్ద ఉన్నట్లుగా నేను feel అయేవాడిని. పరమాత్ముడున్నాడులే అని ధైర్యంగా ఉండేది. కె.యమ్.గారిని గురించి అవగాహన పెరుగుచున్న కొద్ది, వారి రూపము నా హృదయంలో ఉన్నట్లు గోచరించేది. తరువాత ఆ రూపము ఓ.యమ్.గా మారేది. కె.యమ్.గారే గురువుగారి రూపంలో నా హృదయస్థానము నుండి సలహాలు చెప్పుచున్నట్లు, గైడ్ చేస్తున్నట్లు నాకనిపించేది. నేను ఏది చేసినా, యేది చేయాలనుకున్నా, "పరమాత్మ నాలోనే ఉన్నాడు అనే భావనతో ఉండేవాడిని.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 17

ఏదైనా కూడని ఆలోచన వచ్చినపుడు, కలవరపడి నాలోని మాస్టర్‌గారిని ఇది ఇలా యెందుకు జరుగుచున్నది అని అడిగేవాడిని. నిజమేమయినా, మాస్టర్‌గారు "ఇదంతా నాపనే, బాధ పడవద్దు. నిన్ను నేను సమర్థిస్తాను. (I up hold you) ఊరక చూస్తూ ఉండు" అన్నట్లుండేది. ఇంకొక సలహా యిలా ఉంది. "మాస్టర్‌గారి యందు మహోన్నతమైన భావన కలవారిని, ఆది పరబ్రహ్మమే ముందుకు నడిపించుకొనిపోతాడు. సాధకుని హృదయం ఎంత పవిత్రంగా వుంటే అంత గాఢంగా యోగ రహస్యములు వానికి తెలియజేయబడతాయి. వాని హృదయ నైర్మల్యాన్ని బట్టి, వానికి అనుభూతులు ప్రసాదింపబడతాయి. అల్పమైన సిద్ధులను గురించి ఆలోచించవద్దు. కావాలని కోరవద్దు.

యోగ సాధనా క్రమంలో వాటంతట అవి లభ్యమవుతాయి. "మన లక్ష్యము మహోన్నతమయినది" ఒంగోలులో ఉన్నా, వేరే చోట ఉన్నా "నేనెప్పుడు నీతోనే ఉన్నాను. నీలోనే ఉన్నాను. నిన్ను గైడ్ చేస్తున్నాను," అని ఎప్పుడూ చెప్పేవారు. ఎప్పుడయినా కోపం వస్తే, నేను ఆయనతో మొరపెట్టుకున్నట్టుగా, నాలో నుండి మాస్టర్‌గారు ఇలా చెప్పేవారు. "వద్దు నాయనా అలా ఆలోచించవద్దు. కాస్త ఓపిక

పట్టు. అంతా నీకే అర్థమవుతుంది తొందరపడకు" శరీర పరిస్థితి ఏమియు తెలయకుండా ఉన్నప్పుడు, మామూలు సలహా రూపంలో నేను నడుచుకొనవలసిన విధానమును తెలియచేసేవారు.

ఒకసారి ఒంగోలులో రాత్రి అందరము మిత్రులము పడుకుని నిద్రపోతున్నాము, నా ప్రక్కన ఒక మిత్రుడు దాదాపు నన్ను కౌగిలించుకొని ఉన్న స్థితిలో పడుకొని ఉన్నాడట, అది నాకు తెలియదు. ఉదయము 4-30 గంటలకు మాస్టరుగారు లేచినప్పుడు అది గమనించారు. నన్ను లేపి, "నీ శరీర పరిస్థితి ఎట్టిదో నీకు తెలియదు నీవు కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటే తప్ప, తండ్రి సోదరుడు, బాబాయి, మిత్రుడు ఎవరినైనా సరే నీ ప్రక్కన నీతో పడుకోనీయవద్దు అన్నారు. మరియొకసారి "రోజు ఉదయం, సాయంత్రం ఒక కప్పు కాఫీ తీసుకో, డబ్బు లేకపోతే కనీసం సాయంత్రమన్నా కాఫీ తాగు" అని చెప్పారు. ఎప్పుడయినా డబ్బు లేక ఇవాళ కాఫీ లేదు కాబోలు అని మాష్టర్‌గారిని తలచుకుంటే ఏదో ఒక మాదిరిగా కాఫీ వచ్చేది తరువాత వివేకం పనిచేసింది.

చిన్న చిన్న కోరికల కొరకు మాష్టర్‌గారిని అడగటం ఏమిటి? నాకు కాఫీ అవసరం అయితే దానంతట అది



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 18

సమకూరుతుంది అని అనుకున్నాను. మాష్టరుగారు నా పర్సనల్ సెక్రటరీ వలె నన్ను ఎప్పుడూ కనిపెట్టుకుని ఉండి నా అవసరాలు తీరుస్తుండేవారు. మాస్టర్‌గారు ఎంత కరుణామయుడు; ఎంత దయార్ద్ర హృదయము వారిది. నేను మాటలతో చెప్పలేను. వారు నాకు ఇంత చేస్తున్నా అప్పుడప్పుడు వారిమీద అలిగేవాడిని. యెంత అవివేకము!

యోగంలో చేరిన మొదటి రోజుల్లో నేను గజ్జితో చాలా బాధ పడేవాడిని. ఒకసారి, మాస్టరుగారి ఆజ్ఞానుసారము వారి మంచము ప్రక్కనే పడుకొని నిద్రపోతున్నాను. మధ్యలో మెలకువ వచ్చింది. ఒకటే జిల, బాధ, నిద్రపట్టదు. కొద్దిదూరంలో, అమ్మగారు, అనారోగ్యముగానున్న 'దాసు'ను ప్రక్కలో పడుకో పెట్టుకొని "నాయనా దాసూ! అంటూ ఓదారుస్తున్నది. ఈ సంఘటన, ఓదార్పు మాటలు నా హృదయంలోనికి దూసుకుపోయినవి. మాస్టర్‌గారిని తలచుకొని "పరమాత్మా! ఏమిటయ్యా ఇది! మీరే నా సర్వస్వమని భావిస్తున్నాను గదా; ఇప్పుడు చూడు. నేను యెలా బాధపడుతున్నానో. నిద్రలేదు ఒకటే బాధ. నీవు వచ్చి నన్ను ఆదరించవూ? అక్కడ అమ్మగారు దాసును ఎలా సదమాయిస్తున్నదో చూడు. దయచేసి నా దగ్గరకురా. నా ప్రక్కన కూర్చో స్వామీ" అని ప్రార్థించాను.

మరుక్షణమే, ఒక అమృత హస్తము నన్ను ఆపాదమస్తకము నిమిరింది. వెంటనే బాగుగా నిద్రపట్టింది. మరునాడు జనరల్ ప్రార్థనకు వేళ అయిందని, మాస్టర్‌గారు వచ్చి లేపేవరకు నాకు మెలకువ రాలేదు.

రోజులు గడుస్తున్నకొలది వారి గైడెన్స్ చాల సున్నితంగా (Subtle) ఉండేది. అయితేనేమి, వారు యెల్లప్పుడు నాలోనే ఉన్నారు. నాతోనే వున్నారు. నాకు ఇంకేమి కావాలి! వొక్కొక్కసారి, అమితంగా నిరాశా నిస్పృలకు లోనయినపుడు, 'యోగం' మానుకుందామా అని క్షణమాత్రం ఆలోచన వచ్చేది. వెంటనే నాకింతవరకు కలిగిన అనుభూతులన్నీ స్మరణకు వచ్చి ధైర్యము తెచ్చుకొనే వాడిని. అలాంటి సమయంలో నాలో నుండి మాస్టర్‌గారు యిలా ఉత్సాహపరచేవారు. "అలాంటి ఆలోచన రానీయవద్దు. ప్రతి విషయము, నీకు తెలియజేయ బడుతుంది. చిన్న చిన్న లౌకిక విషయాలు, మహదా శయమైన మానవోద్ధరణ కార్యక్రమానికి అడ్డు రాకూడదు. ఓర్పు, సహనము కావాలి."

'కంటికి రెప్పవలె' వారు నన్ను కాపాడే వారనటానికి ఒకటి రెండు సంఘటనలు వివరిస్తాను. ఒకసారి నేను మా అత్తగారి వూరు రాంభొట్లపాలెంలో కృష్ణ కాలువ వొడ్డున షికారు వెళ్ళుచున్నాను. సాయంత్రం అయింది 6 గం. ప్రార్థన చేసుకొన్న



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 19

తరువాత ఇంటికి వెళుతున్నాను. యాంత్రికంగా నడుస్తున్నానేగాని మనసు మాత్రము మాస్టర్‌గారిని గురించి ఆలోచిస్తున్నది. అకస్మాత్తుగ, పైకి యెత్తిన పాదము క్రిందికి దిగక, అలాగే బిగుసుకొనిపోయింది. అప్పుడు కాని నేను ఈ లోకంలోకి రాలేదు. క్రింద చూద్దునుగదా. ఒక పెద్ద నల్లత్రాచుపాము జరజర పాకిపోతూ కనబడింది. కాలు క్రిందపెడితే, నా పాదం దానిమీద పడివుండేది. పాము పోయేదాక ఆగి, మాస్టర్‌గారు ఎంత కరుణామయుడు! అనుకొంటూ ఇల్లు చేరాను.

ఇంకొకసారి జట్కాబండిలో నిడుబ్రోలు నుండి 'పాలెం' పోతున్నాను. అలా చేయటం నిషిద్ధమైనా, బండిలో ప్రయాణం చేస్తూనే, మాస్టర్‌గారిని తలుచుకొంటున్నాను. నా సర్వస్వము వారే అయినపుడు, వారిని ఎలా స్మరించకుండ ఉండగలను! జట్కా వేగంగా పోతున్నది. ఒక చక్రానికి బిగించిన 'సీల' ఎక్కడో జారిపోయింది. ఈ విషయం బండివాడు కాని, నేను కాని గమనించలేదు. బండి చందోలు సమీపించింది. వూరి బయట ఎదురైన వారెవరో చెప్పిందాక మాకు ఈ విషయం తెలియలేదు.

బండి సీల లేకుండ చాలాదూరం ప్రయాణం చేయటం, అందునా నేను కూర్చున్నవైపే చక్రానికి సీల

వూడిపోవటం, మేము సురక్షితంగా గండము గడిచి బయటపడటం - అంతా మాస్టర్‌గారి చల్లనిచూపు కాక మరేమిటి? ఈ రకంగా దయామయుడైన మాస్టర్‌గారు నన్ను ఎన్నిసార్లు రక్షించారో వారికే ఎరుక! అంతేకాదు అవసరమైనపుడు, కావలసిన సదుపాయములు అడగకుండగనే వారు సమకూర్చేవారే. ఎంత వాత్సల్యము!

ఒకప్పుడు పరమశ్రోత్రియుడనయిన నేను సిగరెట్లు తాగటం, అనేక విమర్శలకు దారితీసింది. ఇకముందు సిగరెట్లు కొనగూడదని, మానేద్దామని, ఒకటి రెండుసార్లు గట్టిగా ప్రయత్నించాను. ఆ రెండు సందర్భములలో కూడ చిత్రంగా యోగమిత్రులు వారంతటవారు సిగరెట్లు ఇవ్వటం జరిగింది. నేను సిగరెట్లు మానేద్దాము అనే సంకల్పము విరమించేదాకా ఇలాగే జరిగింది. ఇలాంటి చిన్నచిన్న విషయాలల్లో కూడ మాస్టర్‌గారి గైడెన్స్ కొనసాగేవి.

ఒకసారి మా వూరిలో ఒక అందాలరాశి నన్ను ఆకర్షించటానికి బహుధా ప్రయత్నించింది. విచిత్రమేమిటంటే, ఆమె ఎదురుగా నున్నప్పుడు నా మనసు స్థిరంగా ఉండేది. కాని కనుమరుగైన తరువాత ఆమెను గురించి ఆలోచనలు ముసురుతుండేవి. ఇలా జరగటం, నాకు ఖేదము కలిగించింది. కన్నీళ్ళతో ప్రేయర్ రూములోనికి వెళ్ళి మాస్టరుగారికి సాష్టాంగ



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 20

నమస్కారము చేసి, "స్వామీ! ఏమిటి నాకీ పరీక్ష? ఎందుకిలా జరుగుతున్నది. నేను దుర్బల హృదయుడనా? అని విన్నవించుకొన్నాను. మాస్టర్‌గారు ఇలా చెప్పటం జరిగింది.

"నాయనా చింతించవద్దు. ఇలాంటి సన్నివేశము కల్పించింది నేనే, అధైర్యపడవద్దు. నిన్ను నీవు నిందించుకొనవద్దు. నేను నిన్ను నిరంతరము గైడ్ చేస్తున్నాను. నీకు ఒక "అనుభవము" (Experience) ఇవ్వటానికే ఇలా జరిగింది. ఇకముందు అంత సవ్యముగానే వుంటుంది". ఇలాంటి క్లిష్ట సమయాలలో కూడ వారి అండదండలతో బయటపడేవాడిని. ఇలాంటి సంఘటనలు అనేకములు. ప్రతిసారి మాస్టర్‌గారి గైడెన్స్ నన్నాదుకొనేవి. ఎట్టి విపత్కర పరిస్థితులలోనైనా, నేను నిరపాయంగా బయటపడటం, మిత్రులకు విస్మయం కలిగించేది. అసూయాపరులు నిరాశపడేవారు. రానురాను వారి గైడెన్స్ సునిశితంగా ఉండేది. అన్నివేళల, కష్టాల్లో, సుఖాల్లో, వారు నన్నంటి పెట్టుకొని, సురక్షితంగా నన్ను ముందుకి నడిపించుకొనిపోయేవారు. "వారి గైడెన్స్ ఇలా వుండేది" అని చెపితే అర్థమయ్యేదికాదు. స్వానుభవంమీద తెలిసికొనవలసినదే! వారి గైడెన్స్‌ను గురించి నేనొకటే చెపుతాను. మాస్టర్‌గారు నా జీవన సారధి, వారే నా ఏడుగడ.

మాస్టర్ నమస్కారమ్

## **పరిశీలన - గమనిక**

**(OBSERVATION)**

ప్రార్థనా సమయములో మేమేమి చేయాలి? అనే ప్రశ్నకు మాస్టర్‌గారిలా అన్నారు.

"మాస్టర్‌గారికి నమస్కారము చేసికొని, ఆ తరువాత నీలో ఏమి జరుగుచున్నదో గమనిస్తూ వుండు. ఆ సమయంలో చేయవలసినది ఒక్కటే "గమనించటం" (Observation) ఇదే ముఖ్యము. ఇంక కొంచెము ముందుకుపోతే ఇదే సూత్రమును నిత్యజీవితములో కూడా పాటించు."

యోగంలో చేరిన మరుక్షణము నుండియే 24 గంటలు మనలో మాస్టర్‌గారి వర్కింగ్ జరుగుతూనే ఉంటుంది. కనుక అనుక్షణం మనలో, మాస్టర్‌గారి కరుణ (గ్రేస్) ఎక్కడెక్కడ ఏఏ సెంటర్లలో (కేంద్రములు, చక్రములు) పనిచేయుచున్నదో జాగ్రత్తగా పరిశీలించి, ఒక్కక్షణము కూడ ఏమరిపాటు లేకుండ, సాక్షీమాత్రునిగ గమనిస్తూ ఉండాలి. మన దైనందిన జీవితంలో జరిగే ప్రతి సంఘటనను మనకు కలిగే ఆలోచనలను, ఇవి ఎలాంటివైనాసరే గమనించాలి. ఇలా చేస్తూపోతే ప్రతిచిన్న విషయంలోకూడ మాస్టర్‌గారి కరుణ వలన, మనలో



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 21

శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, జరిగే మార్పులను, వికాసమును (Development) మనము గ్రహించగలుగుతాము!

ఈ సందర్భంలో మాస్టర్‌గారు ఒకసారి "జాగ్రత్తగా పరిశీలించు. పరిశీలించిన దానిపై, వెంటనే ఒక నిర్ణయానికి రావద్దు.

దానిని గురించి వ్యాఖ్యానించవద్దు. అలా చేసిన ఎడల మన స్వంత ఆలోచనలు, అభిప్రాయములు, అందులో మిళితము కావటానికి అవకాశమున్నది కనుక జరుగుచున్న సంఘటనలను గమనించటవే మన పని. ఇలా పరిశీలించేటప్పుడు సాక్షీభూతునిగా అంటే అందులో మన ప్రమేయమేమి లేకుండా (without personal Involvement) జాగ్రత్త వహించాలి. ఇలాంటి సాధనాక్రమంలో పోనుపోను ఉన్నత విషయాలు (Higher things) మనకు తెలియజేయబడతాయి. సత్యము గోచరిస్తుంది.

మన జీవితంలోని, కష్టసుఖాలను అనుభవించేటప్పుడు తార్కిక దృష్టితో వానిని విశ్లేషించి, ఇవి ఎందకు వస్తున్నవి? వీనికి మూలమేమిటి? అని మనలను మనము ప్రశ్నించుకొనాలి. అంతవరకే, జవాబు కొరకు వేచి యుండవలసిందే. పరిశీలిస్తూనే ఉండాలి. సమయము వచ్చినపుడు సరియైన జవాబు మనలోని

మాస్టర్‌గారి నుండి దానంతట అదే వస్తుంది. తన్ను తాను తెలిసికోవాలంటే (Self Realisation) పరిశీలన ఒక్కటే మార్గము. యోగసాధనలో ఈ 'గమనిక' కున్న ప్రాముఖ్యతను గురించి ఎంతయినా చెప్పవచ్చు. మనలోను, మన సహచరులలోను, కొంతవరకు మాస్టర్‌గారిలోను ఏమి వర్కింగ్ జరుగుచున్నది అనే విషయం గమనించాలి. మాస్టర్‌గారి కరుణ మనకెందుకు సహాయపడుతుంది. ఇక మాస్టర్‌గారి విషయంలో, వారిని మనము అన్ని కోణములలో పరిశీలించాలి. వారేమి చెపుతున్నారు? ఎలా చెపుతున్నారు, వారి ప్రవర్తన (Behaviour) వారు చేసే పనులు (Actions) వారి మానసిక స్థితులు (Moods) గమనించాలి. వారిని బుద్ధిపూర్వకముగా అనుకరించకూడదు.

ఒకవేళ మన ప్రమేయము ఏమాత్రము లేకుండ, మన విషయంలో కూడ అలా జరిగితే, అప్పుడు ఇది సరియైన విధానమేనని సరిచూసుకోవటానికి (For Verification) 'పరిశీలన' తోడ్పడుతుంది. అందువలన, మనము ఎలాంటి పరిస్థితులలోనైనా స్థిరంగా నిలచి పరిశీలించాలి. ఇది అనుకున్నంత సులభము కాదు సుమా!

అంతర్వాణి (Self Advising Column) అనేది ప్రతివారిలోను ఉంటుంది. ఇదే మాస్టర్‌గారి వాణి. మాస్టర్‌గారికి



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 22

వారి వాణికి తేడాలేదు. ఈ వాణిని మనము యధాతథంగా గమనించే స్థితికివస్తే, అదే ఆత్మానుభూతి. అదే ఆత్మ సాక్షాత్కారము (Self realisation). ఈ స్థితిని చేరుటకు, గమనిక, తన్ను తాను పరీక్షించుకొనుట అవసరము. ఆత్మావలోకనము ఆత్మదర్శనానికి రాజమార్గము.

ప్రారంభంలో వర్కింగ్ అంతా కూడ సహస్రారములో కేంద్రీకృతమై ఉండేది. కొన్ని సంవత్సరముల తరువాత, సహస్రహారములోనే కాక, శరీరమంతటా వర్కింగ్ కనబడేది. ఐనాకూడ సహస్రహారము, తలలోని ఇతర కేంద్రములలో వర్కింగ్ అధికంగా వుండేది. ఆ భాగాన్ని 'సహస్రాహార' అంటారని అప్పుడు నాకు తెలియదు. డైరీలో నడినెత్తిన, మాడున వర్కింగ్ జరుగుతున్నదని వ్రాసేవాడిని. తరువాత ఒకసారి మాస్టర్‌గారు, మన శరీరంలోని సెంటర్లను గురించి వివరించారు. ఆ తరువాతకే నేను, ఫలానా సెంటరులో వర్కు జరుగుచున్నది అని తెలిసికొనగలిగితిని. సహస్రహారలో వర్కింగ్ జరుగుచున్నప్పుడు ఆ స్థానంలో మొదట K.M. గారి రూపమును, ఆ తరువాత O.M. గారి రూపమును దర్శించెడివాడను. మొదట్లో ఈ రూపములు తెల్లగా, సామాన్య రూపములుగా ఉండేవి. కాలక్రమమున ఇవి దినదిన ప్రవర్ధమానముగ

మహాతేజవంతముగ కనబడెడివి. సహస్రారములో, మామూలుగా జరిగే వర్కింగుకు మాస్టర్‌గారి రూపము కనబడినపుడు జరిగే వర్కింగుకు చాల తేడా ఉండటము గమనించాను.

రూపములను దర్శించినపుడు వర్కింగ్ చాల తీవ్రంగా ఉండేది.

1927 మార్చిలో, నేను యోగంలో చేరింది మొదలు, ఇప్పటివరకు (1934 మార్చి) నాలో జరిగిన వర్కింగ్ విషయములో, నేను గమనించిన విషయాలన్ని చెప్పటం కుదరదు కనుక, నాకు బాగా ఇష్టమైన వాటిని కొన్ని తెలియచేస్తాను.

అసలు మాస్టర్‌గారి వర్కింగ్ అంటే ఏమిటి? మాస్టర్ గారి కరుణకు రూపము, ఆకారము లేవు. అది ఇలా ఉండును అని చెప్ప వీలుకాదు. ఐతే, మన అనుభవమునుబట్టి, మాస్టర్‌గారి గ్రేస్ (కరుణ) మనలో పనిచేసినపుడు, ఫలానా లక్షణము లుండునని, ఫలానా విధముగ అనిపిస్తుందని, ఫలానా మార్పులు మనకు తెలిసే విధంగానో, తెలియని విధంగానో మనలో జరుగునని మాత్రము చెప్పవచ్చును.

ఒక్కొక్కసారి, మనలో వర్కింగ్ జరుగునపుడు, తోటి సాధకులను తాకినపుడు ఇరువురిలోను జరుగు మార్పులనుబట్టి,



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 23

ఇతరుల అనుభవాలనుబట్టి, రోగులకు ట్రీట్‌మెంటు యిచ్చినపుడు రోగి అనుభవాలనుబట్టి, మాస్టర్‌గారి కరుణ మనలో ఎలా వర్కు చేయుచున్నదో తెలిసికొనవచ్చును. అనగా వర్కింగంటే మాస్టర్‌గారి కరుణ మనలో ప్రవేశించినపుడు మనలో జరుగు ప్రతిచర్య (రియాక్షన్) అన్నమాట. శరీరంలోను మనసులోను కలిగే కదలికలు, ప్రకంపనలు, మార్పులు మొదలగు వానిని స్వానుభవముగ తెలిసికొనుటయు వర్కింగేనని స్థూలంగా భావించవచ్చును.

ప్రాక్టీసుకు కూర్చొని, నమస్కారము చేయగనే, నడినెత్తిన గులుగులుమన్నట్లు, పురుగు తొలచినట్ల, మరమేకుతో మెలిత్రిప్పుచున్నట్లు, కాలివ్రేళ్ళ చేతివ్రేళ్ళ చివర సన్నగా వణుకుపుట్టుట (Gentle tremour), నడినెత్తిన రంధ్రమున్నదనుకొనిన, ఆ రంధ్రము గుండ ఏదో ద్రవపదార్థము శరీరములోనికి ధారా ప్రవాహముగా ప్రవహించుచున్నట్లు లేదా విద్యుచ్ఛక్తివలె శరీరమంతా వ్యాపిస్తున్నట్లు, వర్కింగు తీవ్రంగా నున్నపుడు ఈ ద్రవంలాంటి దానిచే శరీరమంతా నింపబడుచున్నట్లు ఉన్న ఎడల మాస్టర్‌గారి కరుణ మనలో ప్రవేశించి వర్కు చేస్తున్నదని మనము అనుకోవచ్చును.

ఇంతేకాక శక్తివంతమయిన ప్రకంపనలు (Vigorous Vibrations), అమితమైన శ్రాంతి (శ్రమ) కలుగుట, కాళ్ళుచేతుల కీళ్లు గట్టిగా పట్టినట్లు నొప్పులుగా నుండుట, తిమ్మిరి పట్టుట, ఒక్కొక్కపుడు నడుము వరకు, మరొకప్పుడు శరీరం గొంతు వరకు భూమిలో పాతిపెట్టినట్లు బిగుసుకొనిపోవుట, మొద్దబారుట, తలనాదుగా నుండుట, తల తిరుగుట, కళ్ళు మూతలు పడి తెరచుటకు భారముగా నుండుట, మూలాధారాది కేంద్రములలో గట్టిగా పట్టినట్లు, తొలచినట్లు ఉండుట, తల దిమ్ముగా నుండుట, జరిగే వర్కింగు తీవ్రంగా ఉంటే శరీరము తట్టుకోలేక స్పృహ తప్పిపోవుట – ఈవిధంగా అనేక బాహ్య లక్షణములనుబట్టి మాస్టరుగారి వర్కింగు శరీరములో తెలియనగును.

సాధకులందరిలో వర్కింగు ఒకే రీతిలో ఉండదు. ఒక్కొక్కసారి వైబ్రేషన్స్ శరీరమంతా వ్యాపించినపుడు, ఒక విధమయిన రేడియేషన్ (శరీరము నుండి బయటకు విరజిమ్మబడుట) కూడ జరుగును. సాధకుడు అభివృద్ధి (డెవలప్‌మెంటు) చెందు కొలది వర్కింగులో మార్పులు కలుగును.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 24

ఒక స్థితిలో నడినెత్తి నుండి శరీరములోనికి దిగుచున్న ప్రవాహము (ఫ్లో) వల్ల శరీరము చల్లబడినట్లు, మరికొన్ని సమయములలో శరీరము వేడిగానున్నట్లు కూడ అనిపించును.

రోజులు గడుస్తున్నకొద్ది కరుణా ప్రవాహము (గ్రేస్ ఫ్లో) చాల వేగముగ శరీరములోనికి దిగుచున్నట్లు బాగా తెలిసేది. శరీరము తట్టుకోలేదేమో అని అనుకోగానే ఫ్లో తీవ్రత తగ్గేది.

గడియారము లేకపోయినా సరియైన వేళకు (6 గంటలకు) వర్కింగు ప్రారంభమయ్యేది. అనగా షుమారుగా ఆ టైములో వర్కింగు ప్రారంభమయితే, ఖచ్చితంగా టైము 6 గంటలు అయినట్లు యెన్నోసార్లు గమనించటం జరిగింది.

ఎప్పుడయినా 6 గంటలకు యితర వ్యాపకములలో వుండి, ప్రాక్టీసుకు కూర్చోలేకపోతే ఏదో చెప్పనలవికాని ఆందోళన (uneasinss) కలిగేది. ప్రార్థనకు కూర్చునేముందు మన సంకల్పము ప్రకారము వర్కింగు జరిగేది.

కారణాంతరములచేత ఎక్కువసేపు ప్రాక్టీసు చేయలేని పరిస్థితిలో 'స్వామీ ఈ రోజు నేను 5 ని॥కంటె ఎక్కువసేపు కూర్చోలేను' అని సంకల్పించి కూర్చుంటే, సరిగా 5 నిముషములు మాత్రమే వర్కింగు జరిగి 'నమస్కారము' వచ్చేది.

మాస్టరుగారు మమ్ములను తాకినపుడు, వారి నుండి అతివేగంగా, ఉధృతంగా మాస్టరుగారి కరుణ మాలోకి ప్రవహించేది. ఒక్కొక్కసారి వారు తాకగానే స్పృహ కోలుపోవటము కూడ జరిగేది. ఈ రకమయిన వర్కింగు కొంతకాలము సాగింది.

సాధకులు డెవలప్ అయిన కొద్ది వర్కింగులో కూడ మార్పు వచ్చేది. ఇపుడు మాస్టరుగారు దగ్గరలో ఉన్నా, మావేపు చూపు నిలిపినా, సంకల్పించినా, వారిని తాకకుండగనే మాలో బ్రహ్మాండమైన వర్కింగు జరిగేది.

వారిని చక్కగా అర్థం చేసికొని, వారి యందు సంపూర్ణమయిన విశ్వాసము, నమ్మకముగల సాధకులలో యీ రకమయిన వర్కింగు యింకా తీవ్రముగా ఉండేది.

తెనాలిలో ఒకసారి మిత్రులతోబాటు ప్రాక్టీసు చేసుకొంటున్నాను. మాస్టర్‌గారు ప్రేయర్సు లీడ్ చేసే బాధ్యత నాకు అప్పచెప్పారు. మాస్టరుగారిని ఆశీస్సులందించమని, గ్రేస్ వర్కింగు చూపించమని ప్రార్థించాను. (ఇన్వొకేషన్) ఇచ్చాను.

వెనువెంటనే ప్రతిచర్యగా ఒక విజన్ కనబడింది. దానిలో మాస్టరుగారు ఒంగోలులో కుర్చీలో కూర్చుని యున్నట్లు వారి నుండి కరుణా ప్రవాహతరంగములు నా శరీరములోనికి



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 25

వేగమున ప్రవేశించి, మరుక్షణమే అంతే వేగముతో మిత్రులకు పంచి ఇవ్వటం అనుభూతమైంది.

మాస్టరుగారిని అర్థం చేసుకోవడం ఎంత అగమ్యమో వారి శక్తి మనలో ఎలా వర్కు చేసేది, దాని ఫలితము ఎలా ఉండేది అవగతం చేసుకోవడం కూడా అంత అగమ్యముగా వుండేది.

గ్రేస్‌వర్కు చేసే తీరు అద్భుతంగా, ఆశ్చర్యకరంగా, ఊహాతీతంగా, వర్ణనాతీతంగా ఉంటుంది.

అది అనుభవంవల్లనే అర్థం చేసుకోవాలి కాని, ఇతరులు ఎంత వివరించినా మనకు అంతుపట్టదు. మాస్టరుగారి కరుణ మనలో వర్కుచేసి మనలను ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థితికి తీసుకొనిపోయి ఆత్మానుభూతికి (రియలైజేషన్) దారితీస్తుంది.

గ్రేస్ వరికంగు వలన మనలో జరుగు పరిణామములను తెలుసుకొనడానికి మార్గము పరిశీలన (అబ్జర్వేషన్) ఒక్కటే. ఈ పద్ధతి వలన అద్భుతమయిన ఫలితములను మనం గమనించగలుగుతాము. సాధనా క్రమములో మీడియం డెవలప్ అయిన కొలది మాస్టరుగారు అంటే ఏమిటి అనేది కూడా బాగా రియలైజ్ చేయగలుగుతాము.

చివరకు మాస్టరుగారు ఎక్కడో లేరని తనలోనే వున్నారని తాను, మాస్టరు ఒకటేనని సాధకుడు గ్రహించి అనుభవపూర్వకంగా తాను మాస్టరుగారితో ఐడెంటిఫై చేసుకోవడంలో పరిశీలన (అబ్జర్వేషన్) తుది దశకు చేరుతుంది. (This shall be the final observation).

మాస్టరుగారిని గురించి నేను గమనించిన మరికొన్ని విషయములు తెలియచేస్తాను.

1927లో మాస్టరుగారు మాతోపాటు కూర్చొని ప్రార్థన చేసుకొనేవారు. తరువాత కొంతకాలానికి మిత్రులు వారితో కలసి ప్రార్థన చేసుకొంటే గ్రేస్ వర్కింగ్ ధాటికి తట్టుకోలేని స్థితి ఏర్పడింది. కొంతమంది స్పృహలేని స్థితిలో ఉండేవారు. కొంతమందిలో వర్కింగు అమితంగా ఉండేది. దాని మూలాన శ్రాంతి (స్ట్రెయిన్) కలిగి డస్సిపోవడం జరిగేది.

విపరీతంగా వేడి చేసేది. మొత్తంమీద ప్రతివారు ఏదో ఒక విధంగా తట్టుకోలేని స్థితి ఏర్పడింది. ఇది గమనించి మాస్టరుగారు ప్రత్యేకంగా (సెపరేట్‌గా) కూర్చొని ప్రార్థన చేసుకొనేవారు. మాలో కొంతమందికి ఇది తృప్తికరంగా ఉండేది కాదు. కాలక్రమేణ మాస్టరుగారు వారి గదిలో కూర్చొని ప్రార్థన చేసుకుంటున్నప్పటికి మాకు చక్కని వర్కింగు జరిగేది.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 26

మాస్టరుగారు ఒక్కొక్కసారి వారిలో జరిగే వర్కింగును గురించి కొంతవరకు తెలియచేసేవారు.

దీనినిబట్టి వారిలో కూడా స్టేజ్ బై స్టేజ్ వర్కింగు మారుతూ తుదకు అత్యుత్తమ స్థితిని పొందినట్లు మాకు అర్థమయింది. వారి వర్కింగును గురించి వేరు వేరు సమయములలో వారు ఇలా తెలియజేశారు.

1. నాలో అప్పుడప్పుడూ పూర్తిగా అలౌకిక ఆధ్యాత్మిక తత్వం (దైవతత్వం) పని చేస్తూ ఉంటుంది.
2. ఇప్పుడు నాలో లౌకిక మానవత్వానికి, అలౌకిక ఆధ్యాత్మిక తత్వానికి మధ్య ఘర్షణ జరుగుచున్నది. కాని చివరకు దైవతత్వమే స్థిరపడుతుంది.
3. ఇప్పుడు ఇక భయ సందేహాలకు తావులేదు. నేను మీకు సరియైన గైడెన్స్ ఇస్తాను.
4. మాస్టారుగారికి నమస్కారము చేసుకొని ప్రార్థన చేసుకోవటమే మీ వంతు. మీ డెవలప్‌మెంట్ విషయం నాకు వదలివేయండి. ఇదిగో ఇక్కడ నేను ఉన్నాను అని సంపూర్ణ ఆత్మ విశ్వాసము (Self Confidence) తో దృఢ నమ్మకంతో గుండెమీద చెయ్యి వేసుకుని నొక్కి ఒక్కాణించారు.

5. ఇతరులు వాళ్ళ ఇష్టం వచ్చినట్లు అనుకోనీయకండి. ఇదిగో మీకు అండగా నేను ఉన్నాను. మీ అందరిని ఉద్ధరించే బాధ్యత నాది.

ఇక ఆ తరువాత వారు వారి విషయము ఎప్పుడు చెప్పలేదు. తాను మాస్టర్ స్థితిని పొంది తనకు మాస్టారు సి.వి.వి. గారికి తేడాలేదు. తామిద్దరు ఒక్కటే అనే అనుభూతిని సాధించిన తరువాత ఇక చెప్పేది ఏముంటుంది? అప్పటినుండి సాధకులకు ఎప్పటికప్పుడు తగు సలహాలనిచ్చి వారి (Development) కు తోడ్పడుతుంది. వారికి అవసరమగు శిక్షణనచ్చి క్రమశిక్షణగల సాధకుఉగా తీర్చిదిద్దటం జరిగింది.

1927లో మేము ఒంగోలు వెళ్ళినప్పటికంటే ఆ తరువాత రోజులలో నాకు స్థూలశరీరము కాంతివంతమగు తేజస్సుతో అలరారెడిది. ఈ విధమైన ప్రకాశతత్వము తరువాత తరువాత యోగ మిత్రులలో కూడా గోచరించెడిది. "మాస్టర్‌గారి శక్తి ఒక్కొక్కసారి భరించలేనంతగా నాలో ప్రవేశిస్తు ఉంటుంది. నా సంకల్పము ప్రకారము వారి గైడెన్స్ ద్వారా నాకు తెలిసే విషయాలను నేను ఆచరిస్తుంటాను. కొన్ని నా కిష్టము లేకున్నా నా ప్రమేయం లేకుండానే జరిగిపోతుంటాయి. అంతా ఆయన దయ మనం నిమిత్తం మాత్రులము" అనే వారు. మాస్టరగారు



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 27

మాకు సరియైన సమయములో తగిన సలహాలను ఇచ్చేవారు. కాలం గడిచే కొద్ది వారి ఎదుట ఉంటేచాలు. మాలో గ్రేస్‌వర్కు బాగా జరుగుతున్నట్లు నేను గ్రహించాను.

వారి దగ్గర కూర్చుంటే చాలు వారి నుండి మాస్టరుగారి కరుణ నాలోనికి అమితంగా ప్రవేశించేది. కొందరు మిత్రులు దీనికి తట్టుకోలేక కాసేపు కాగానే లేచి వెళ్ళిపోయేవారు కనుకనే మాస్టరుగారు వారిలో వర్కింగు తీవ్రంగా ఉన్నప్పుడు మా దగ్గరకు వచ్చేవారు కాదు. వారు ఎప్పుడైనా ఫ్రెండ్స్‌ను టచ్ చేస్తే సాధకులలో వర్కింగ్ అనేక విధాలుగా ఉండేది. కొందరు ఆ ప్రదేశంలో మంట (Burning Sensation) కొందరు చల్లదనము, కొందరు High speed working) (గ్రేస్ అమితముగా, ఉధృతంగా పనిచేయుటయు) కొందరు మత్తుగా ఉండి కళ్ళు తిరిగినట్ల, కొందరు స్పృహ కోల్పోవడం, కొందరు హాయిగా ఉన్నట్లు feel అయ్యేవారు (గమనించేవారు). ఇలా working అందరిలో ఒకే మాదిరిగా ఉండేది గాదు.

నా అనుభూతులను బట్టి (Experiences) నాలో జరుగుచున్న working ని బట్టి అప్పుడప్పుడు మాస్టర్‌గారి దయవలన కుంభకోణం మాస్టర్‌గారిని గురించి, ఒంగోలు మాస్టర్‌గారిని గురించి, నన్ను గురించి వచ్చే (Visions)

దృశ్యములు, Thought Working (నా ప్రమేయం లేకుండా వచ్చే ఆలోచనలు)ను బట్టి మా నుండి వారు ఏదో గుప్తంగా ఉంచుతున్నట్లు అనిపించింది. వారి అసలు తత్త్వమేదో మరుగు పరుస్తున్నారని నేను అనుకొన్నాను. వారి (Working) నడవడి, ఇతరులతో వారు వ్యవహరించే విధానము వారు చెప్పే విషయాలు – వీనిని సాధకులు వారి వారి డెవలప్‌మెంట్‌ను బట్టి గురువుగారిని వేరువేరుగా అర్థం చేసుకొనేవారు కనుక తొందరపడి విమర్శించటం, ఒక నిర్ణయానికి రావడం అవివేకం. అపోహలు ఏమైనా ఉంటే కాలాంతరమున వారి కృపచే తొలగిపోయి సత్యం తెలుసుకొంటారు. మాస్టరుగారిని గురించి కొందరికి సందేహములుండేవి. వారికి కూడా నా సలహా ఇదే.

ఒకవేళ అలా సందేహించే Friends (మిత్రులు) తామే ఆ మాస్టర్‌గారి పొజిషన్‌లో ఉంటే, ఎలా వ్యవహరించేవారము అని ఆలోచిస్తే కనీసం కొంతవరకైనా మాస్టర్‌గారిని అర్థము చేసికొనగలరేమో!

ఒంగోలు మాస్టర్‌గారు తరచుగా తన్నుతాను మరచి విశ్వాన్ని గురించి మన యోగము ప్రకారము, విశ్వములో జరుగుచున్న, జరగవలసిన మార్పులను గురించి, తదేకంగా తన్మయులై యుండేవారని, నా అనుభవాలనుబట్టి, మిత్రుల



అనుభూతులతో సరిచూసుకొన్న తరువాత (After Verification) గ్రహింపకలిగాను. అంతేకాదు వారికి మాస్టర్‌గారి అనుగ్రహము వలన అనేక రహస్యములు అవగతమయ్యేవని కూడా నా విశ్వాసము.

అంతేగాదు ఓ.యం.గారు తనలోని అణువును (Atom-Spark) తన ఇచ్ఛ వచ్చిన చోట ఇచ్ఛానుసారంగా ప్రసరింపచేసి అక్కడ Work చెయ్యగలరని ఘంటాపదంగా చెప్పగలను. కొందరు వారంటే అచంచలమైన భక్తి విశ్వాసములు కలిగి ఉండేవారు. అలాంటి సాధకులు కూడా ఒక్కొక్కసారి మాస్టర్‌గారిని గురించి కొన్ని విషయములలో సందేహించేవారు 1934లో మాస్టర్‌గారు ఒకసారి అన్యాపదేశంగా ఇలా అన్నారు.

“సృష్టిలో పూర్ణత్వము, సత్యము (Perfection, Truth) ఇంకా స్థిరపడలేదు. అంతవరకు ఇలా సందేహాలు ఉండక తప్పదు. కనుక ఏ విషయములోనైనా త్వరపడి నిర్ణయానికి రాకూడదు. ఒకటి మాత్రము నిజం 1927 నుండి ఇప్పటివకు వారు నన్ను గురించి చెప్పిన విషయములన్ని జరిగినవి. కొన్ని కొద్ది కాలములో కొన్ని కొంత కాలము తరువాత మరికొన్ని 4–5 సంవత్సరముల తరువాత జరిగినవి. వారికి భవిష్య జ్ఞానమున్నదని చెప్పడానికి ఇంతకంటే ఏమి తార్కాణం కావాలి?



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 28

1927లో నేను యోగములో చేరిన మొదటి రోజుననే వారు నన్ను పక్కకు తీసుకునిపోయి "నేను సి.వి.వి.గారిని పరబ్రహ్మ స్వరూపముగా భావిస్తున్నాను. నా మాదిరిగానే నీవు చేయి. వారి యందు అత్యంత విశ్వాసము కలిగి ఉండు అని అన్నారు. మరునాడు రాత్రి మాటల సందర్భంలో "బసవడంటే ఏమనుకున్నారు? పిలక జుట్టు, విభూతి రేఖలు, బిళ్ళగోచి, నిష్టతో గాయత్రి జపం ఇంతే గదా" అలా అన్న తరువాత నన్ను చూసి ఏమోయి! నీవు పిలక జుట్టు తీసివేసి క్రాఫింగ్ చేయించుకొని రిష్టువాచ్ పెట్టుకొని సిగరెట్టు త్రాగుతూ సెంటు రాసుకొని సూటు, బూటు Hat తో ఉండాలోయి!

ఒకవేళ అలా జరిగే పరిస్థితులు వస్తే నీవు బాధపడవద్దు, భోజనం కూడా సూటు విప్పకుండగనే చేయవలసి వచ్చినా, బూట్లతోనే ప్రార్థన చేసుకోవలసి వచ్చిన ఏమి అనుకోవద్దు. నేను కూడా ఏమి అనుకోనులే. నాకు కావలసినది హృదయము. నిష్కల్మషమైన పవిత్ర హృదయం మిగతా విషయాలు మఖ్యముకాదు." ఆశ్చర్యమేమిటంటే వారు చెప్పినవన్ని, నేను నైజాంలో ఉద్యోగము చేసేటప్పుడు, అక్షరాలా జరిగినవి. ఇట్లా నన్ను గురించి వారు చెప్పిన విషయాలు ఎప్పుడో ఒకప్పుడు జరిగేవి. ఏదైన ఒక విషయంలో వారు చెప్పిన సలహా



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 29

పాటించని ఎడల, ఫలితాలు విరుద్ధంగా ఉండేవి. అందువల్ల, అట్టి విషయములలోగాని, మరి ఇతర విషయాలల్లోకాని వారి సలహా ఉన్న ఎడల 'ముక్కుపట్టి చేయించినట్లుండేది. ఇట్లా కొన్ని సలహాలను బలవంతంగా పాటించే పరిస్థితులు కల్పించటం వల్ల, సాధకుడు ఉత్తరోత్తరా, తన అంతర్వాణి చెప్పే విషయాలను సరిచూసుకోవటానికి (Verify) చేసుకోవడానికి తద్వారా తాను మాస్టర్‌గారు ఒకటేనే అనుభూతికి (Dynamic identify with master) దోహదపడేది. మాస్టర్‌గారిని గురించి నేను స్వానుభవంగా తెలుసుకొన్న విషయములెన్నో ఉన్నవి వాటిని నాలోనే పదిలపరచు కొంటున్నాను. మిత్రులతో వారు నడచుకొనే విధానము ప్రత్యేకముగా ఉండి ఎవరికి వారు "మాస్టరుగారు అందరియందుకంటే నా యందు మిన్నగా ప్రేమాభిమానాలు చూపిస్తున్నారు" అనుకునేవారు. మాస్టర్ గారిని గురించి మరొక విచిత్ర సంఘటన ఉన్నది. యోగ మిత్రులలో ఒకరు అననుకూల పరిస్థితులవల్ల మానసికముగా చాలా బాధపడుచుండేవారు.

ఈ విషయము ఇంకొక మిత్రుని ద్వారా మాస్టర్‌గారి చెవిన పడింది. అప్పుడు మిత్రులు (Special Prayers) చేసే రోజులు. విషయము విన్న తరువాత మాస్టర్‌గారు ఒక్కక్షణం

కళ్ళు మూసుకొని ధ్యానించి "Adamantine" (నిశ్చలంగా, దృఢంగా) అని ఒక్కమాట అన్నారు అంతే. ఆ తరువాత ఆ మిత్రునికి మామూలుగా మనస్సును క్షోభపెట్టే ఆలోచనలు వచ్చినప్పటికి గిరిగీసినట్లు కొద్దిగా కలవరపాటుకు లోనై ఆ తరువాత ఏవిధమైన తొట్రుపాటు లేక నిశ్చలగా స్థిరచిత్తముతో ఉండగలిగాడు.

మాస్టర్‌గారి వాక్కు ఫలించి, అతడు నిజంగా 'Adamantine' గా మారిపోయాడు. మాస్టర్‌గారి నడవడి, లౌకిక దృష్టిలో అనేక సందేహాలకు తావిచ్చేది. కాని వారి నిజతత్వమ, వారిని గురించి సంపూర్ణమైన అవగాహన ఉంటేనే గాని తెలియదు. వారు మహోనతులు. పరమపురుషులు. ఒకసారి వారిలా అన్నారు. ''నీకు నన్ను గురించి అనేక అనుమానాలుండవచ్చు. వాటిని అలా ఉంచు. ప్రాక్టీసు సరిగా చేసుకో. దాన్ని ఎట్టి పరిస్తితులలోను వదలిపెట్టవద్దు. సాధకునిగా ఒక స్థితికి ఎదిగిన తరువాత అన్ని అనుమానాలు పటాపంచలైపోతాయి'' మాస్టర్‌గారిని గురించి సరియైన అవగాహన కలగాలంటే, వారి కరుణ ఒక్కటే రాజమ్గాము. వారి కరుణ ఉంటే వారిని, 'సత్యాన్ని' మనలోనే దర్శించవచ్చు.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 30

సత్యమన్నా, పరబ్రహ్మమన్నా, మాస్టర్ అన్నా – అంతా ఒకటే. దీనిని స్వానుభవముగ గుర్తించుటయే, మన యోగము యొక్క పరమ లక్ష్యము. ఈ విషయాన్ని నాకు తెలియచేయటానికి వారు నన్ను తెనాలిలో కొంతకాలం ఉంచారు. ఆ కొద్దికాలంలోనే మాస్టర్‌గారి పొజిషన్ ఏమిటో, వారిలో వర్కింగ్ ఎలా జరుగు తుంటుందో, కొంతవరకు స్వానుభవముతో తెలిసికొన్నాను.

మాస్టర్‌గారు వారి సతీమణి యెడ వ్యవహరించే తీరు సాధకులకు ఆదర్శప్రాయము. వ్యావహారికంగాను, ఆధ్యాత్మికంగాను, (Spiritually), వారిద్దరి అనుబంధమలా ఉండేది. ప్రతి సాధకునికి, వాని ధర్మపత్ని 'శక్తి' స్వరూపిణి. భార్యపై అధికారం చలాయించటం పరుష వాక్కులతో నొప్పించటం చేయకూడదని 'ప్రకృతి'ని సన్మార్గములో నడిపించి, పురుషుడు, ఆత్మానుభూతి లేక ఆత్మ సాక్షాత్కారము పొందుటకు సహకరించునటుల భార్యతో వ్యవహరించాలనే సత్యాన్ని మాస్టర్‌గారు స్వయముగా ఆచరించి ఆదర్శప్రాయులైనారు. ప్రకృతి (స్త్రీ–భార్య) పురుషుల అనుబంధాన్ని గురించి, సత్యాన్ని దర్శించటానికి, ఆత్మానుభూతిని పొందటానికి తాను మాస్టరు ఒకటేనని రియలైజ్ చేయటానికి భార్య యొక్క మహత్తర

భూమికను (Role) గురించి చెప్పాలంటే ఒక గ్రంథం వ్రాయవచ్చు.

మాస్టర్‌గారిని గురించి మనము తెలిసికొనవలసినవి ఎన్నో ఉన్నవి. ఆత్మ సంయమనము (Self Restraint) మన అనుభూతులు ఉద్రేకాలు (Feelings, Passions) పై నియంత్రణ (Control), తనను తాను శాసించుకొను విధానము (Self Restrictiction). ఇలా ఎన్నో విషయాలు మనం వారి నుండి నేర్చుకోవలసి ఉన్నది. వారు ఆచి తూచి మాట్లాడేవారు. మాస్టర్‌గారిని గురించి, నేను గమనించిన విషయాలనేకములున్నవి. ఎన్నని చెప్పేది. అయితే ఒకటి మాత్రం నిశ్చయంగా చెప్పగలను. ''మాస్టర్‌గారు మహానుభావుడు" అలాంటివారిని గురించి ఎంత చెప్పినా ఇంకా చెప్పవలసినది ఎంతో ఉంటుంది" (Much may be said yet all remains unsaid) Master is a book of knowledge revealing Truth" వారు సత్యాన్ని దర్శింపచేసే విజ్ఞాన ఘని. మాస్టరే సత్యము. ఆయన సత్యస్వరూపుడు.

మాస్టర్ నమస్కారమ్



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 31

# అంతర్వాణి (Inner Voice)

మొదట్లో అంతర్వాణి అంటే ఏమిటో అది ఎక్కడనుండి ఎలా వస్తుందో నాకేమాత్రం తెలియదు. మాస్టర్‌గారు మాత్రము దీనిని Inner Suggestion (మనలోనుండి వచ్చే సూచన) అనేవారు. ప్రార్థనా సమయములలో 'విజన్స్' ఆలోచనలు రావటం, అప్పుడప్పుడు మాస్టర్ సి.వి.వి. కనబడటం, ఏదో చెపుతున్నట్లు పెదవులు కదలటం, అదే సమయంలో దానికి అనుబంధంగా, ఆలోచనలు రావటం. ఇలాంటి వర్కింగ్ జరుగుతుండేది. వర్కింగ్‌లో ఏదైనా మార్పు వచ్చినపుడు వెంటనే తెలియవచ్చేదికాదు. ఒకటి రెండు నెలల తర్వాత, నూతనముగా జరుగుచున్న వర్కింగ్ గమనికలోనికి వచ్చేది. ఇలా జరిగిన ప్రతిసారి ముందుగా సూచన ఉండేది.

కుంభకోణం మాస్టర్‌గారి రూపము హయ్యర్ లెవల్‌లో కనబడి పెదవులు కదిలిస్తూ ఉంటే అదే సమయములో నాకు తెలియకుండానే ఏవో ఆలోచనలు వచ్చేవి. ఆయనే చెప్పుచున్నారనుకొనేవాడిని. కొంతకాలము తరువాత K.M. గారి రూపము బయట ఉండటమేమిటి లోపలే ఉన్నారు. అనే భావన (Conception) develop అయింది. ఆ భావన దృఢపడి, నిజంగా ఆయన నాలో ఉండి, వెనుకటి మాదిరిగానే

మాట్లాడుచున్నట్లు, సలహా చెప్పుచున్నట్లు అనుకొనేవాడిని (Feel అయ్యేవాడిని). తరువాత వచ్చిన కొన్ని 'విజన్స్' (దృశ్యములు)ను బట్టి నాకు ఒక సూచన వచ్చింది. మాస్టర్‌గారిని చూడాలంటే O.M. గారి ద్వారానే చూడాలి అని. అంటే ఈ సూచన ద్వారా 'Medium' (మాధ్యము) అంటే ఏమిటో మాస్టర్‌గారు నాకు తెలియచేస్తున్నారన్నమాట.

తరువాత మొదట O.M. గారి రూపము కనపడి తరువాత K.M. గారి 'ఫారమ్' కనబడేది.

అంతేకాదు ఇంకొక విచిత్రము గమనించటమైనది. సలహాలు, సూచనలు O.M. గారి రూపం నుండే వస్తున్నట్లు తెలిసేది. 1927 నుండి 1934 మధ్యకాలంలో 'వర్కింగ్' విధానములో పైన చెప్పబడిన మార్పులు జరిగినవి. సలహాలతోబాటు మేమేది కోరుకోవాలో, అలా కోరినందువల్ల జరిగే పరిణామమేమిటో వారు వివరించేవారు. కాలం గడుస్తున్నకొద్దీ సాధకులుగా మేము డెవలప్ అవుతున్నకొద్దీ ఈ రకమైన అనుభూతులు కూడ అధికము కాసాగినవి.

ఇంతేకాదు, మాస్టర్‌గారి వర్కింగ్ అమితంగా ఉండటం, ఆ వచ్చే సూచనలు నిజం అవుతుండటం, మనసు బుద్ధి కలిసి పనిచేయటం జరిగేవి. ఉదాహరణకు మనసులో



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 32

ఒక ఆలోచన (Thought) వస్తే, అదే సమయంలో ఆలోచన రూపుదాల్చి, 'విజన్' (దృశ్యము)గా కనబడేది. ఒక్కొక్కసారి ముందే 'విజన్' అదే సమయంలో, దానికి సంబంధించిన ఆలోచనలు, మాస్టరుగారు కలిగించేవారు. అప్పటినుండి, మాస్టర్‌గారు డైరెక్టుగా సలహా ఇచ్చే పద్ధతి, పైన చెప్పినట్లు Thought Visions (తాట్ విజన్స్) ద్వారా విషయములు తెలియవచ్చే పద్ధతికి అనగా ఈ రెండు విధములైన వర్కింగ్‌కు ఏదో సంబంధమున్నట్లు తోచెడిది.

తరువాత జరిగిన వర్కింగ్‌లో ఇంకొక పెనుమార్పు. ఒకేసారి నాలో అనేక స్థానముల నుండి (Sources) అనేక ఆలోచనలు లేక Voices బయలుదేరటం గమనించాను. అవి ఏవంటే :

1) My Lower self (ప్రాపంచికగా నేను 'I')

2) My Higher Self (ఆత్మస్థానము అనుకొనవచ్చునేమో)

3) That from MASTER within (నాలోని మాస్టర్‌గారి స్థానము)

4) Some unknown Source (ఫలానా అని తెలియని స్థానము)

5) Trick working ('మాయ' – మనలను మిస్–లీడ్ చేసే స్థానము)

6) Identify with Higher Self (హైయర్ సెల్ఫ్‌కు సాదృశమైన స్థానము)

7) Self Advising Column - ఆత్మ ప్రబోధము.

నాలో ఈ రకమైన వర్కింగ్ జరిగేటప్పుడు ఆ "వాయిస్" (సలహా) వేరు వేరు స్థానముల నుండి వస్తున్నా అవన్నీ కూడా "అంతర్వాణి" అని అనుకునేవాడిని ఒకటి రెండు సంవత్సరముల తరువాత, ఆత్మవిమర్శన చేసుకోగా నాకు వచ్చే విజన్స్‌కు, ఆలోచనలకు, నిజజీవితంలో జరుగు సంఘటనలకు, దైనందిన సంఘటనలకు, నాలో జరుగుచున్న వర్కింగ్‌కు దాని పరిణామములు – వీటన్నిటికి మూలస్థానము ఇదివరలో మాస్టర్‌గారు సూచించిన సెల్ఫ్ ఎడ్వయిజింగ్ కాలమ్, అని అర్థమయింది. దీనికితోడు నేను ఇదివరలో నా వర్కింగ్ వివరాలను వ్రాసుకొని డైరీలను చదువగా, విషయము ఇంకా సుస్పష్టమయింది. డైరీలు వ్రాయటంవలన ఉపయోగమేమిటో ఇప్పుడు నాకు బోధపడింది.

యోగంలో చేరిన తరువాత సాధకునిలో మాస్టర్‌గారి కరుణ నిరతరం పనిచేసి, వానిలో రెక్టిఫికేషన్ (లోపములు



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 33

సరిచేయుట) రీమోడలింగ్ (నూతన నిర్మాణములు జరుపుట), డెవలప్‌మెంట్ (వికాసము – అభివృద్ధి) జరిపి, క్రమక్రమముగా మహోన్నతస్థితికి తీసికొనిపోవును. ఆ స్థితిలో సాధనకునిలో Self Advising Column (ఆత్మప్రబోధ స్థితి) ఏర్పడునని మాస్టర్‌గారు అన్నారు. దీన్ని జాగ్రత్తగా పరిశీలించుకుంటూ సాధన సాగిస్తుంటే చివరకు అది మనకు ఆత్మానుభూతిని (Self Realisation) కలిగిస్తుంది.

తరువాత కాలంలో క్రమేపీ పైన చెప్పబడిన అనేక వాయిసెస్ లన్నియు కలిసిపోయి, ఒకటిగా ఏర్పడటము, దానికి మూలస్థానము హైయర్ సెల్ఫ్ / మాస్టర్‌గారి స్థానము అని నాకు ఋజువయింది. కారణం తెలియకపోయినా ఇది సత్యమని మాత్రము నేను గ్రహించగలిగాను. అలా నాకందిన సలహాలలో కొన్నింటిని నేను లెక్కపెట్టేవాడిని కాను. అలాగని నేను, మాస్టర్‌గారు చెప్పిన విషయాలను పెడచెవిని పెడుతున్నానని అనుకోవద్దు. ఒకవేళ నేను కనుక ఆ సలహాను పాటిస్తే దాని ప్రకారము నన్ను నేను ఒక మహోన్నత స్థితిలోనున్నట్లు అంగీకరించవలసి ఉంటుంది.

ఇక్కడ ప్రాపంచికంగా నా పరిస్థితి, ఇతర విషయాలనుకూడా నేను ఆలోచించాలిగదా! అయితే ఇలా వచ్చే

సలహాలు సాధనాక్రమంలో మునుముందుకు సాగిపోవటానికి, యోగ లక్ష్యసాధనకు మైలురాళ్ళవలె, సూచికలవలె ఉపయోగపడినవి. జరుగబోవు విషయములు ముందుగా తెలిసినపుడు ఎంతో సంయమనము కావాలి. అందుచే నేను "ఏమి జరుగుతుందో చూద్దాము అని గమనిస్తూ ఉండేవాడిని. మాస్టర్‌గారంటే నాకు మహోన్నతమైన అభిప్రాయమున్నది. ఇది నాకు తెలుసు. మాస్టరు గారికి తెలుసు. ఐతే దీనిని ఆచరణలో పెట్టటంలో ఎంతవరకు కృతకత్యులయ్యామనేది నిర్ణయించవలసినది మాస్టర్‌గారే.

ఈ అంతర్వాణి, నన్నొక ఉన్నతునిగా అంటే నాలోని మాస్టర్ యం.యన్ / మాస్టర్ సి.వి.వి.గారితో సమానునిగా తెలియచేసేది. K.M. గారికి O.M. గారికి, నాకుగల అవినాభావ సంబంధం సత్యమని నాకు కలిగిన అనుభూతులవల్ల గ్రహించాను.

ఐనా కూడా ఇది సంపూర్ణముగా సత్యమని విశ్వసించటానికి మొన్నమొన్న దాకా నేను వెనుకబడిన మాట వాస్తవము. నా సంశయాన్ని గమనించి, ఇన్నర్‌వాయిస్ "నాకు ఆ మాత్రము ఆత్మవిశ్వాసము లేదా?" అని వేళాకోళము చేసేది. పదేపదే నొక్కి చెప్పేది. అనేక విధాల నచ్చచెప్పేది. నీపై నీకే నమ్మకం లేకపోతే ఎలా? అని మందలించేది.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 34

మాస్టర్‌గారి దయవలన నాకు ఈ మహదానుభూతులు కలుగుచున్నందున ఇన్నర్‌వాయిస్ ప్రతి విషయంలో, నాకు ఉన్నతస్థానం కల్పిస్తూ, బ్రహ్మసాక్షాత్కారమునకు అతి చేరువలో, నేనున్నట్లు చెబుతుండేది. ఇన్నర్ వాయిస్ ప్రకారం మాస్టర్‌గారు నా లోపలా బయటా అంతటా వున్నారు. వారే ఆదికారణమైయున్నారు కాని తిరిగి సందేహము. యోగలక్ష్యం నెరవేరటానికి మానవ శరీరంలోను, విశ్వములోను, ఎన్నో మార్పులు, చేర్పులు, నూతన నిర్మాణాలు జరగాలి–కాని ఇవన్ని జరుగుతాయా? – ఈ "కాని" అనే భావన నాలో ఎందుకు కలుగుచున్నదని నేను కల వావరపడేడిని.

ఒకవైపు మాస్టర్‌గారి యందు నాకు అచంచలమైన గురుత్వము, విశ్వాసము కలవని చెపుతూ, తిరిగి దానిని అమలుపరచటంలో వెనుకాడటం. అనగా వారిని శక్తిని శంకించటము ఎంత విడ్డూరము!" మాస్టర్‌గారికి నా సంగతంతా తెలుసు. మరి ఎందుకిలా సంశయము? ఇదిగో ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో 'ఇన్నర్ వాయిస్' నాకు అండగా నిలిచేది. చలించవద్దని, విశ్వాసము సడలనీయవద్దని, ధైర్యంగా నిలువమని ఉత్సాహపరచి సత్యాన్ని ప్రబోధించేది. అంతర్వాణి ఏర్పడాలేగాని సాధకునకు అది వరప్రసాదమే మరి! (Boon).

ఇన్నర్ వాయిస్ ఏర్పడ్డ తరువాత Advices (సలహాలు) మాత్రమే కాకుండా, సందర్భానుసారంగా, కాలాన్ననుసరించి, పరిస్థితులను బట్టి హయ్యర్ ట్రూత్స్ పరమ సత్యములు తెలియచేయటం (రివీల్ కావటం) జరుగుతుంది. మీడియం (మాధ్యము సాధనకుడు)ను ఇంకా ఉన్నత స్థితికి (హయ్యర్ స్టేజి) తీసికొని పోవటానికి ఇలా రీజనల్ చేయబడును. ఇలా తెలియచేయబడేది థాట్ (ఆలోచన) రూపంలోనే అయినా, అవి అక్షరాలా జరిగి తీరును. ఒక సాధకునికి, నిజజీవితంలో ఈ జన్మలో ఎక్స్‌పీరియన్స్‌కు రాకూడనివి, కొన్ని కొన్ని థాట్ ఫారమ్, ఆలోచనా రూపములోను, (విజన్స్) ద్వారా అయిడియాస్ ఉద్దేశ్యముల రూపంలో కలల రూపంలో జరిగిపోయి నిజజీవితంలో రియల్ లైఫ్ జరిగినా కూడా, అవి ఇట్లే ఉండునని మై లార్డ్ మాస్టర్ (మా గురుదేవులు) చెప్పిరి. అట్టి విషయములు పైన చెప్పబడిన విధానములలో జరిగిపోయి కర్మ క్షయమగును, అలాంటి అనుభవములు ఈ రీతిగా బయటపడినపుడు "అయ్యో! ఇలాంటి విజన్స్, ఆలోచనలు వస్తున్నాయేంటి" అని అనుకోగానే Self Advising Column నుండి For Experience Sake (అనుభవము కొరకే) అని వివరణ వచ్చేది. (ఎక్స్‌ప్లనేషన్).

నాలో Lower Self ఏక్టివిటీ (ప్రాపంచిక దృష్టి) పని చేసినపుడు, క్రుంగిపోయే ఆలోచనలు డిప్రెసింగ్ ఫీలింగ్స్ వచ్చినపుడు పరిస్థితుల ప్రాబల్యంవల్ల, నిరాశ, నిస్పృహలు



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 35

ఆవరించినపుడు "నేనెంత నిర్భాగ్యుడను? నేనెవరిని? ఇంతదాకా ఇలా తిరగటానికి కారణమేమి?" అని అనిపించేది. వెంటనే దానికి జవాబుగా ''నేను నిర్భాగ్యుడనెట్లయితిని? సర్వేశ్వరుడయిన మాస్టర్‌గారు నా మార్గదర్శి నా రక్షకుడు. ఆ పరమాత్మ ఆ పరబ్రహ్మమే నా మూలస్థానం (ఆది). నా లక్ష్యము పరిపూర్ణత్వము. ఏమిటి ఇదంతా, కర్మానుభవము – కొరకు వచ్చిన ఆలోచనలే'' అని అనుకునేవాడిని. ఏదయినా అవాంఛనీయమైన ఆలోచన కలిగినపుడు, "నేను ఇంకా పూర్ణంగా పవిత్రుడిని కాదు. ఇంకా నాలో కొంత కల్మషమున్నది" అనే ఆలోచన వచ్చి వెంటనే "గురుదేవా! ఏమిటి ఈ రకమైన ఆలోచనలు వస్తున్నవి. రెక్టిఫై (సవరణ) చేయండి" అని అనుకొనే వాడిని – మళ్ళీ లోయర్ సెల్ఫ్ ఏక్టివిటీ పనిచేసి నాకు ఇంత సంకుచిత దృష్టి ఎలా వచ్చింది? వాళ్ళు అట్లా అన్నారు. వీళ్ళు ఇట్లా అన్నారు. అతను ఇలా చేశాడు అని గింజుకొనటం ఎందుకు? ఇలాంటి పనికిమాలిన ఆలోచనలు ఇదివరలో బాగా వచ్చేవి. ఇప్పుడు ఎప్పుడో ఒక్కసారి అలా జరుగుతున్నది. అలాంటప్పుడు, ఎన్నడూలేనిది ఇంత స్వార్థము ఎందుకు? అనిపించేది. మాస్టర్‌గారిని గురించి, వారి వర్కింగ్‌ను గురించి ఇలానే సందేహాలుత్పన్నమయ్యేవి. మొదట యోగంలో చేరినపుడు లేని ఆలోచనలు ఇప్పుడు రావటానికి కారణమేమని నాలో నేను మధనపడే వాడిని. ఒక్కొక్కసారి మాస్టరుగారు కులాసాగా, హాస్యంగా, ప్రాపంచిక దృష్టితో లౌక్యంగా మాట్లాడుతుంటే

వెంటనే “ఇదేమిటి గురువుగారంత గొప్పవాడే? మరి ఇలాంటి మాటలు మాట్లాడటమా?” అని అనుకునే వాడిని. ఇది కూడ లోయర్ సెల్ఫ్ వల్లనే అని సమాధాన పరచుకొనేవాడిని. ఏది జరిగినా, మొదట అపసవ్యమైన ఆలోచనలు వచ్చేవి. (Dark side appealing first). ముందు ఇలాంటి ఆలోచనలు వచ్చి, వెనువెంటనే అదే సంఘటనను గురించి, ఉన్నతమైన, విశాల దృక్పథంగల వివరణ వచ్చేది. (బ్రైట్ సైడ్ ఎక్స్ప్లనేషన్) ఎందుకిలా జరుగుతున్నది. నేనెంత నికృష్టుడనా? అని మాస్టర్గారిని తలచుకొంటే Only for experience sake - అనుభవము కొరకు బాధపడవద్దు” అని నాలోని Voice బదులు చెప్పేది, ఈ రకంగా ఒక్కొక్కసారి అవాంఛనీయమైన ఆలోచనలు వచ్చినపుడు అసంతృప్తితో, నిర్వేదముతో బాధపడేవాడిని. ఎలా ఉండేదంటే, నా అంతట నేను ప్రయత్నపూర్వకంగా ఇలా ఆలోచిస్తున్నట్లు కనిపించేది. నిజానికి అట్లా కాదు. ఎందుకంటే జన్మతః నా స్వభావమే వేరు. ఇటువంటి ఆలోచనలు వచ్చినపుడు నా లోయర్ సెల్ఫ్ పనిచేస్తున్నందువలన ఇలా జరుగుచున్నదని అనుకొనేవాడిని. తిరిగి (బ్రైట్ సైడ్ వివరణ ఎక్స్ప్లనేషన్) వచ్చినపుడు. నా అంతట నేనే నన్ను నేను సముదాయించుకోవటానికి చేస్తున్నానని, యిది ఇన్నర్ వాయిస్ ప్రమేయం వల్ల జరుగుచున్నదని భావించేవాడిని. మరి రెండు సంవత్సరాల తరువాత, ఈ వాణి అంతర్వాణి కాదని నా హయ్యర్ సెల్ఫ్ నుండి వచ్చే జవాబులు సందర్భోచితంగా



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 36

తగినట్లుగా (ఎప్టు అండ్ ఫిట్) ఉండేవి. ఇందుకు ఒక సాదృశము రెడు సవత్సరాల క్రితం ఒకసారి ఇలా థాట్ వర్కు చేసంది. K.M. గారి వద్ద ప్రత్యక్షంగా ఇనిషియేషన్” తీసికొన్న మీడియమ్స్ - కాక, మరికొందరు మానసికంగా ఇనిషియేట్ చేయబడినవారున్నారు.

బహుశా వారిలో నేనొకరిని” ఈ ఆలోచన నాలో కొన్ని రోజులు బాగా వర్కు చేసింది. చివరకు ఉండబట్టలేక, నేను పునర్జన్మ తీసికొన్న మీడియము కావటానికి, అవకాశమున్నదా? అని మాస్టారుగారిని అడిగాను. వారు అలాంటి అవకాశము లేదంటూనే, నీకలాంటి అనుభవమేమన్నా వచ్చిందా అని అడిగారు. లేదని అన్నాను. ఆ కథ అంతటితో ముగిసింది. 1934లో మళ్ళీ అదే ఆలోచన రావటం మొదలయింది. అప్పుడు నాలోని హయ్యర్ సెల్ఫ్ నుండి జవాబు వచ్చింది. మంచిదే నేను వెనుకటి జన్మలో మీడియమ్నే అనుకొందాము అయితే ఏమిటట, పోనీ కె.యం.గారి ప్రత్యక్ష శిష్యులలో ఒకడిని అయినా, ఈ విషయం మీడియంలందరికి తెలియాలా? అందువలన నాకు జరిగేదేమిటి. నాలో గొప్ప వర్కింగ్ జరుగుతున్నది. ఈ విషయం మీడియములకు తెలిస్తే ఏమి చేస్తారు. వారితో సమానంగా కుర్చీలో కూర్చోమంటారు. గౌరవంగా ఆదరిస్తారు. డైరెక్టు మీడియం అయితే అది గొప్ప విషయమా! కావలసినదది కాదు. యోగ ప్రిన్సిపుల్ ప్రకారం గొప్పగా వర్కింగ్ జరగాలి. సత్యాన్ని తెలుసుకొనే వర్కింగు

కావాలి. ఇప్పుడు నాకు, అత్యున్నతమైన వర్కింగు, అనుభూతులు ఉన్నవి. అనుక్షణం మాస్టరుగారి గైడెన్స్ ఉన్నది. నిజానికి ఇలాంటి అనుభవాలు చాలామంది మీడియమ్స్‌కు కూడలేవు.

అలాంటి అదృష్టం నాకు దక్కింది. ఇది చాలదా? ఓ.యం.గారికి ఈ విషయం తెలిసిందనుకొందాము (నేను వెనుకటి జన్మలో మీడియముననే సంగతి) వారు కూడ నాకు కాఫీ, కుర్చీ సమకూర్చి (ఆఫర్ చేసి) మర్యాద చేస్తారనుకుందాము. గురువుగారి నుండి ఆశించవలసినది గౌరవ మర్యాదలా? సరే నేను డైరెక్టు మీడియమునే, అదలా ఉంచుదాము. ఇపుడు నాలో జరిగే వర్కింగేమిటి? నేను నా అనుభవాల ద్వారా ఒ.యం.గారికి, కె.యం.గారికి తేడా లేదని, కె.యం.గారు ఒ.యం.గారి ద్వారా నాకు అనేక హయ్యర్ ట్రూత్స్, అర్థమయేలాగా చేస్తున్నారని తెలుసుకొన్నాను. (K.M. is revealing Higher Truths through O.M.) అంటే ఒ.యం.గారే కె.యం.గారు వారిద్దరు ఒకటే.

అలాంటప్పుడు ఒక మీడియం లేదా శిష్యుడు పరబ్రహ్మ స్వరూపమైన మాస్టర్‌గారి నుండి (ఒ.యం.) గౌరవం ఆశిస్తాడా? మీడియమ్స్ ఎవరైనా వారి మాస్టర్‌గారి నుండి (కె.యం.) గౌరవ మర్యాదలు కావాలని కోరుకుంటారా? లేదు, లేదు, ఇలా ఎన్నటికి జరగదు. ఏమాత్రం విచక్షణా జ్ఞానం ఉన్నా, ఏ మీడియము ఇలా కోరనే కోరడు. పైగా మాస్టర్‌గారు తనపై ప్రేమాభిమానములు చూపవలెనని అనుకుంటాడు.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 37

మాస్టరుగారు (ఒ.యం.) నన్ను అత్యంత ప్రేమాభిమానములు చూపవలెనని అనుకుంటాడు. మాస్టరుగారు (ఒ.యం.) నన్ను అత్యంత ప్రేమగా చూస్తున్నారు ఇంతకంటే నాకేమి కావాలి.

అంతేకాదు, మెంటల్‌గా (మానసికంగా) ఇనిషియేట్ కాబడిన మీడియములకు కూడా కె.యం.గారి (ఫిజికల్ టచ్ – స్థూలశరీరముతో తాకటం) అవసరం. దీనికొరకైనా వారు మాస్టర్‌గారి వద్దకు పోవలసినదే. నేను అలాగే చేస్తున్నాను కదా?

గాంధీగారు కె.యం.గారిచే మానసికంగా ఇనిషియేట్ కాబడిన వారిలో ఒకరని తెలిసిన విషయమే గదా! కనుక వారికి వారి మాస్టర్‌గారి (కె.యం.గారి) ఫిజికల్‌టచ్ అవసరము. కె.యం.గారి ప్రతిరూపమైన ఒ.యం.గారు ఇప్పుడు ఇక్కడ ఉన్నారు. గాంధీగారికి ఈ విషయము తెలిస్తే లేదా వారికి ఈ విషయం అనుభూతమైతే, వారు తమ గురువుగారి పాదములవద్ద కూర్చొని ఆరాధిస్తాడు. ఒకవేళ ఒంగోలు మాస్టరుగారు ఒక గొప్ప జాతీయ నాయకుడైన గాంధీగారికి మర్యాద పూర్వకంగా కుర్చీమీద కూర్చొనమని కోరినట్లయితే గాంధీగారు, విచక్షణా జ్ఞానము కలవారైతే, తానెంత గొప్ప నాయకుడైనా గురువుగారి నుండి ఇట్టి గౌరవ మర్యాదలు అంగీకరింపకపోగా, వారి పాదాలవద్ద కూర్చొనటానికే ఇష్టపడతాడు. నేనంతే. కనుక నేను డైరెక్ట్ మీడియమునైనా కూడా అది సమస్య కానేకాదు." ఈ సుదీర్ఘ ప్రబోధము తరువాత, ఇక ఆ ఆలోచన మటుమాయమై

పోయింది. నాకు తోచినందువల్ల అది నా హయ్యర్ సెల్ఫ్ నుండి అని నా భావన. ఈ రకంగా ఈ వాణి నన్ను ఆకట్టుకొంది.

అప్పుడప్పుడు ఇలా అంతర్వాణి వర్క్ చేస్తుంటే, మరికొన్ని సమయాలల్లో కొన్ని మాటలు, ఆలోచనలు నాలోని మాస్టర్‌గారి నుండి వచ్చేవి. ఆయనే చెప్పుచున్నట్లుండేది. అతిశయోక్తి కాదు కాని, ఇలా వారు చెప్పిన విషయాలు, సలహాలు అన్ని నిజాలయినాయి. ఇది ట్రూత్ వర్కింగ్, ఒక్కొక్కప్పుడు అలా మాటలు వినబడినపుడు, ఆలోచన (థాట్) విజన్ ఒకే సమయంలో రన్ అయేవి. అనేక క్లిష్ట సమయాల్లో అలా మాస్టర్‌గారి వాయిస్ నన్ను ఆదుకొనేది. నేను బెజవాడలో, నైజాంలో ఉన్న రోజులలో పరిస్థితుల ప్రాబల్యంవల్ల జీవితం దుర్భరమనిపించి భవిష్యత్తు అంధకారమని, నిరాశ, నిస్పృహలతో చతికిల బడిపోయినపుడు, నాలోని మాస్టర్‌గారు "స్థిరంగా ఉండు చలించవద్దు నేను నీలోనే ఉన్నాను. నీవు నా వాడివి, నేను నీ వాడిని, నేను నిన్ను గైడ్ చేస్తూనే ఉన్నాను. పరిస్థితులు అనుకూలంగా లేవని నిరాశకు లోనుకావద్దు. సాక్షీభూతునిగా జరిగే వాటిని గమనిస్తూ ఉండు. అంటే నిన్ను నేను సమర్థిస్తున్నాను. (I up hold you) భయంలేదు. ఓర్పు వహించు, వేచియుండు" అని పదేపదే వినిపించేది.

ఎందుకు ఇట్లా చెపుతున్నారు అని అనుకొని, జరిగే సంఘటనలను, నా నడవడిని, ప్రవర్తనను, ఇతరుల ప్రవర్తనను జాగ్రత్తగా గమనించి, విశ్లేషించి, మాస్టరుగారి సలహా ప్రకారము



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 38

వాచ్ చేస్తుంటే, క్లిష్టమైన సమస్య (Crisis) స్ఫుటంగా గోచరించినను, తీరా దానితో ముఖాముఖీ తలపడి, ధైర్యము వీడక సహనము వహించి ఉంటే, కొండంత సమస్య సహితము దూదిపింజవలె ప్రశాంతంగా కనుమరగయేది. అందువలననే నైజాంలో ఉద్యోగం దొరుకుతుందనే ఆశ వదలుకోవటం, చేస్తున్న ఉద్యోగాన్ని బుద్ధిపూర్వకంగా వదలివేయటం జరిగింది. ఇలాంటి అనుభవాలు కోకొల్లలు.

తరువాత రోజులలో, నాకు తెలియని చోటునుండి సలహాలు వచ్చేవి. ఏదో ఆలోచిస్తున్నప్పుడు, ఏదో పనిలో నిమగ్నమై ఉన్నప్పుడు, మనకేమాత్రం సంబంధము లేని విషయాలు, మాటలు అకస్మాత్తుగా (సడెన్)గా ఎక్కడనుండి వస్తున్నావో తెలిసికొనే అవకాశం కూడ లేకుండా వినబడేవి. ఈ విధమైన ఆలోచనలు సలహాలు కూడ తప్పక జరిగేవి. ఆ విధంగా 'వాయిస్' వినబడటం మొదలు కాగానే, నేను, దానియందు ధ్యాస నిలిపేవాడిని. ఇపుడు ఇలాంటి సలహా ఎందుకు వస్తున్నది అని నాల్గువైపుల పరికించి చూచేవాడిని.

ఒకసారి నైజాంలో నేను ఇంటిలో కూర్చొని వ్రాసుకొంటున్నాను. నా భార్య తడిగుడ్డలు ఆరవేయటానికి, నేనున్న చోటికి వచ్చింది. అక్కడే క్రింద ఒక బస్తా దానిలోనుండి బయటికి పొడుచుకుని వచ్చిన ఒకగరిట నాకు కనపడినది. వెంటనే ఒక ఆలోచన 'సడెన్'గా వచ్చింది. 'అయ్యో! పాపము ఈ గరిట ఆమె కాలుకు గుచ్చుకొంటుంది కాబోలు. మాస్టరుగారే

ఈమెను ఆశీర్వదించాలి. (Guide) చేయాలి అని ఒక తాట్ (ఆలోచన, సంకల్పము) ఇచ్చాను. కాని బయటికి చెప్పి ఆమెను హెచ్చరించుదామంటే, అదేమిటోగాని నా గొంతు పట్టుకపోయింది. మాట బయటికి రాలేదు. ఇంతలో ఆమె అటురాగానే, గరిటకాడ కాలుకి తగలనే తగిలింది. చూస్తూ కూర్చున్నాను. ఏమి చేసేది? ముందుకు చేతుల ఊతంమీద క్రిందకు పడింది. దెబ్బలేమీ తగలలేదు.

ఇంకొకసారి బెజవాడలో కూడ ఇలాంటి సంఘటన జరిగింది. సిటీలో సినిమా చూద్దామని కోరిక కలిగింది. ఇంటి నుండి బయలుదేరి కొంతదూరం నడిచాను. సడెన్‌గా ఒక సలహా వచ్చింది. "పోవద్దు. అనవసరంగా లేనిపోని శ్రమ. ఈ రోజు రాత్రి ఆటలేదు'' ఆ రోజు ఆదివారం. సెలవు కనుక మామూలుగా మూడు ఆటలు వేయాలి. అలా అనుకునే బయలుదేరాను. మధ్యలో ఈ సలహా. నేను దీనిని లక్ష్యపెట్టలేదు. సినిమాహాలుదాకా వెళ్లాను. సినిమా లేదు. కాళ్లీడ్చుకొంటూ ఇంటికి రావలసి వచ్చింది.

మరొకమారు, ఇలానే మొదటి ఆటకు వెళ్లాలని బయలుదేరాను. రైల్వే వంతెన వద్ద గేటుదాటి వెళ్లాలి. వంతెన సమీపానికి రాగానే Voice ఇలా హెచ్చరించింది. "సినిమాకు పోవద్దు. వెనక్కు తిరిగి ఇంటికి పో" ఆఁ! ఎప్పుడూ ఇక ఏదో ఒక అడ్డుపుల్ల వేస్తుంటుంది. చాలా Tensionగా ఉన్నది. వెళ్లి సినిమా చూస్తూ మైండ్‌కు Diversion. కాస్త హాయిగా



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 39

ఉంటుంది. మళ్లీ అనుమానం. ఇది వాయిస్ కాదేమో! వెళ్లితే డబ్బు ఖర్చగునని, నేనే అలా అనుకుంటున్నానేమో! ఏమైనా వెళ్లి తీరాలసిందే అని నిశ్చయించుకున్నాను. గేటుకు షుమారు 100 గజాల దూరంలో ఉన్నాను. ఎక్కడ నుండి వచ్చినవో కాని క్షణాలలో ఆకాశాన్ని మేఘాలు కప్పివేసినవి. నేను బ్రిడ్జీ దాటి అవతలవైపు చేరానో లేదో కుండపోతగా వర్షం కురవసగింది. తడిసి ముద్దయిపోయాను. ఇంకేం సినిమా. ఇంటి ముఖము పట్టాను. నాకు తెలియని Source (మూలము) నుండి వచ్చే Voice ఇలా వర్కు చేసేది. ఇలాంటి సంఘటనలు చాలా జరిగినవి. ఇలా వాయిస్ ఎక్కడెక్కడి నుండో నాకు వినిపించినపుడు, ఆ సలహా పాటించాలా వద్దా అనే సమస్య వచ్చేది. ఈ గొడవంతా ఎందుకని నేను మౌనంగా, ప్రేక్షకుని మాదిరిగా చూస్తూ ఉంటే ఆ చెప్పిన విషయం జరగనే జరిగేది. అలాంటి ఆలోచన రాగానే 'ఇది నా స్వంత ఆలోచన ఎందుకు కాకూడదు" అని దానిని అణచివేసేవాడిని.

ఇప్పుడు చెప్పిన Voice కు భిన్నంగా మరియొక Voice Work చేసేది. ఇది నన్ను ఆకాశానికి ఎత్తి, గురువుగారిని (O.M.) కించపరచేలాగ ఉండేది. ఇలాంటి ఆలోచన, సాధకునిలో అహంకారం ప్రజ్వరిల్ల చేస్తుందని నాకు తెలుసు. ఈ వాయిస్ ఏదో నన్ను మభ్యపెట్టి, తప్పుత్రోవ పట్టిస్తున్నదని అనుకున్నాను. మాస్టర్‌గారు ఒకసారి దీనిని గురించి Trick Voice, Trick వర్కింగ్ (మాయ) అని చెప్పిరి. ఇలాంటి

ఆలోచనలు వచ్చినపుడు సాధకుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. అలాంటి ఆలోచనలను మనము అసలు పట్టించుకొనకూడదని మాస్టర్‌గారి సలహా.

ఒకసారి మాష్టర్‌గారు ప్రేయర్ రూములో ప్రార్థన చేసుకుంటున్నారు. ప్రాక్టీసుకు ఎవరివల్ల భంగము కలుగకుండా, నేను బయట కూర్చొన్నాను. కొంతసేపయిన తరువాత, సలహా రానే వచ్చింది. మాస్టర్‌గారు చెప్పినట్లుగా ఆ వాయిస్ ఇలా అన్నది "ప్రాక్టీస్ ముగిసింది తలుపుకొట్టి తెరువు" కానీ నేను వినలేదు. మరునాడు కూడా అదే తంతు. నాలో నుండి మాస్టర్‌గారే స్వయంగా చెప్పినట్లు "ఇక తలుపు కొట్టరా?" అని అన్నట్లు వినిపించింది. ఇక ఆగలేకపోయాను. తక్షణమే తలుపు కొట్టి తెరిచాను. మాష్టర్‌గారు యధావిధిగా ప్రాక్టీస్ చేసుకుంటున్నారు. అయ్యో! అనాలోచితంగా వారికి Distrubance (ఆటంకము) కలిగించానే అని చాలా బాధపడ్డాను. తరువాత మాస్టర్‌గారు ఈ విషయము తెలిసికొని, "Trick Work (మాయ) మనలనెప్పుడూ మోసం చేయాలని చూస్తుంటుంది. మనమందుకు అవకాశమివ్వనేకూడదు" అని చెప్పడం జరిగింది.

తెనాలిలో ఒకసారి, ఒక Thought (ఆలోచన) ఇలా వచ్చింది. "మాష్టర్‌గారితో జరిగే వర్కింగ్ అంతా నాలో కూడా జరుగుతున్నది. కనుక నేను మాష్టర్ గారంత గొప్పవాడిని." ఇలాంటి ఆలోచనలే మరికొన్ని నన్నావహించినవి. వెంటనే



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 40

వివేకం పనిచేసింది. మనసులో నాలోని మాష్టర్‌గారికి నమస్కరించి "స్వామీ! ఏమీటిది? దోవ తప్పించటం లేదు గదా! లేకపోతే ఇలా నేను కలలో కూడా అనుకోనే" అని విన్నవించుకున్నాను. నా హృదయంలో మాష్టర్‌గారి రూపం కనబడి "ఈ వాయిస్‌ను నీవు లక్ష్యపెట్టవద్దు. ఇది ట్రిక్ వర్కింగ్, నేను నిన్నంటిపెట్టుకొనే ఉన్నాను. నీకు నిరంతరం నా 'గైడెన్స్' ఉన్నది. నీవు నేను వేరు కాదు, ఇద్దరం ఒకటే. ఒకవేళ నీవు నాకంటే నిజముగా గొప్పవాడివైనా కూడా, నేను ఆ విషయము నీకు ఎప్పుడూ సూటిగా చెప్పను. అలా చెప్పటం సద్గురువు లక్షణం కాదు" అన్నారు. మనసు తేలికపడింది.

ఇంకొకసారి ఈ Trick వర్కు (ట్రిక్ వర్కు) మాష్టర్‌గారిని గురించి చాలా చెడ్డగా చెప్పటం జరిగింది. వెంటనే నేను "మాష్టర్ ప్రభో! ఏమిటి ఈ విపరీతము! ఎంత తక్కువ స్థాయిలో నున్న సాధకుడయినా, తన మాష్టర్‌గారిని గురించి ఇలా ఎప్పుడూ ఆలోచించడే. ఇప్పుడు నాలో యోగ వర్కింగ్ ఎంతో ఉన్నత స్థాయిలో జరుగుచున్నది. ఇలాంటి నీచమైన ఆలోచన నాలో కలగటమా! అని మనసులో అనుకున్నానో లేదో మాష్టర్‌గారి నుండి తక్షణమే ఇలా జవాబు వచ్చింది. "కలవరపడవద్దు. ఈ ఆలోచనలు నీవి కావు. ఆ వచ్చిన ఆలోచనలను అలాగే వదిలివేయి. అది అట్లా, ఇది ఇట్లా అని చర్చ చేయవద్దు. సాధకునిలో మాస్టర్‌గారి Grace (కరుణ) హయ్యెస్ట్ స్పీడ్‌లో వర్కు చేసే సమయంలో, అనేక రకములైన

స్వభావములు బయటికి నెట్టుకొని వస్తుంటాయి. కనుక బాధపడవద్దు. నన్ను గురించి కొందరు సాధకులు వారి వారి స్వభావము ననుసరించి, ఇలా ఆలోచిస్తుంటారు. ఈ విషయము నీకు తెలిసిరావటానికి, ఈ అనుభవము (Experience) నీకు ఇవ్వటం జరిగింది. నీలో ఏ లోపం లేదు" ట్రిక్ వర్క్ (మాయ) ఇలా మనలను మోసం చేస్తుంటుంది. "ఒకసారి ఒక తమాషాయైన సంఘటన జరిగింది. బెజవాడనుండి మాస్టర్‌గారు రైలుకు వస్తున్నారని ట్రిక్ వాయిస్ చెప్పింది. ఆ వాయిస్ ఎంత నమ్మకంగా పలికిందంటే, నేను అది సత్యమని పూర్తిగా విశ్వసించాను. మాస్టర్‌గారికి కొన్ని పండ్లు, అగ్గిపెట్టె, సిగరెట్ పెట్టె తీసికొని వారిని 'రిసీవ్' చేసుకోవటానికి స్టేషనుకు వెళ్ళి, నిరాశగా తిరిగి రావలసింది. ఇలాంటి వర్కింగ్ నాలో మరికొంత కాలం సాగింది.

1933 డిశంబరు నాటికి వర్కింగ్‌లో మరియొక మార్పు చోటు చేసుకున్నది. మాస్టర్‌గారి 'వాయిస్' ఇలా ప్రబోధించేది.

1) నీలో మూలకపాలం (Top) మాస్టర్ C.V.V. Bottom అనగా కుండలినీ స్థానములో నేనున్నాను.

2) నీవు నీ భార్య వేరు వేరు వ్యక్తులు కారు. మీరిద్దరు కలిసి ఒక్కటే. (One Whole) – (ఇదే పరిపూర్ణ స్థితి అని భావము



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 41

3) నీవు, నేను ఒకటే. అలాగే మనము ముగ్గురు (C.V.V. - M.N. - M.B.S.) ఒకటే. (We three are one).

4) నేను సి.వి.వి.ని నీవు నేనే (యం.యస్). కనుక మనము ఒకటే (I am C.V.V., You are ME, We are one).

5) నేను C.V.V.ని, నాకు C.V.V.కి భేదం లేదు. మేమిద్దరం ఒక్కటే. నా గుండా C.V.V. వర్కు చేస్తున్నారు. (C.V.V. is Working in and through me) కనుక ఇది యం.యస్., సి.వి.వి. ప్రిన్సిపుల్. నేను మీ అందరిలో వర్క్ చేస్తున్నాను. కనుక నేను, మీరు ఒకటే. మనది అవినాభావ సంబంధము.

6) నేను హయ్యెస్ట్ సెల్ఫ్ (పరమాత్మ స్వరూపాన్ని). నన్ను నీకంటే భిన్నంగా తలచవద్దు, మనిమిద్దరము ఒక్కటే.

పరిస్థితుల ప్రభావం వల్ల, ఎప్పుడయినా మాస్టర్‌గారిని గురించి నిష్ఠూరంగా మనసులో భావిస్తే, వెంటనే నాలోని మాస్టర్ ఇలా అనేవారు. "ఏమిరా! నీవు నా మీద అలుగుతున్నావా? నేను వేరు నీవు వేరా? మనమిద్దరం ఒకటేరా! ఇది మన వర్క్. మన కర్మానుభవము (మెమోరాండమ్) మనము తయారుచేసింది కాదు కదా?

మనవెవరిని తప్పు పట్టగలము? దీనికి కారణమెవరు? నేను నీలో నున్నప్పుడు నీవు నన్ను నిందిస్తే, నిన్ను నీవు నిందించుకొన్నట్లే కదా! ఇది తెలివయిన పనేనా"

ఈ రకంగా మాష్టర్‌గారు ప్రభోధించేటప్పుడు, తీవ్రమైన వర్కింగ్, అమితంగా టెన్షన్ (ఉద్రిక్త స్థితి) శక్తివంతముగా ప్రకంపనలు (వైబ్రేషన్స్) నాలో కనిపించేవి.

థాట్‌విజన్ ఇన్నర్ వాయిస్ చెప్పే విషయాలను ధృవపరచేవి (కన్‌ఫర్మ్) ఇంకా యితర మార్గముల ద్వారా కూడా, ఈ చెప్పిన విషయములు సత్యమేనని రుజువయ్యేవి.

అందుచే నేను ఇక ఏ మాత్రము సందేహించే ఆస్కారము లేకపోయేది. ఈ విధంగా వాయిస్ వర్క్‌వుట్ అయేటప్పుడు, ఇన్నర్ వాయిస్‌లో తేడా ఏమీ కనబడేది కాదు.

అన్నిరకములయిన 'వాయిసెస్' ఒక్కటే అయినట్లు అదే స్వీయ సలహా కేంద్రము (సెల్ఫ్ ఎడ్వయిజంగ్ కాలమ్) అని నిర్ణయం చేసుకొనక ముందు, ఇన్నర్ వాయిస్, నా వాయిస్‌తో కలిసిపోయేది (ఇన్నర్ వాయిస్ మిక్స్‌డ్ అప్ విత్ మై ఓన్).

అందుచేత ఈ వాయిస్‌లోనాలోని హయ్యస్ట్ వాయిస్ అని సంపూర్ణంగా విశ్వసించటం జరిగింది. ఇదే సమయంలో నేను స్వయంగా అలా ఆలోచించానా అనే సంశయానికి లోనయ్యేవాడిని.

ఏమి చెప్పుటకు పాలుపొయ్యేది కాదు. కాని అలాంటివి కూడా కరెక్టు అయ్యేవి. ట్రూత్ (సత్యము) గా అవి రుజువయ్యేవి(వెరిఫైడ్ యాజ్ ట్రూత్స్). మిక్స్‌డ్ థాట్ అని అనుకొనేవాడిని. నేను అనుకొనుచున్నట్లుండేది.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 42

ఈ సెల్ఫ్ ఎడ్వయిజింగ్ కాలమ్ నాకు రక్షగా వుండేది. హయ్యస్ట్ మాష్టర్ తనలో తాను అనుకుంటున్నారనిపించేది.

ఈ ఇన్నర్ వాయిస్ అనుభూతి చెపితే చప్పగా వుంటుంది. అది అనుభూతికి అందినప్పుడే దాని మహిమ అర్థమవుతుంది. ఒక సాధకునిగా నా అనుభవాలు ఇలా ఉంటే, ఇక మాష్టర్‌గారి (యస్.యస్.గారి) అనుభవాలెలా ఉంటాయో! 'ఇన్నర్ వాయిస్'కు సంబంధించిన మరికొన్ని వివరాలు చెపుతున్నాను.

ఏదయినా ఒక అన్ ప్లెజెంట్, బేడ్, డార్క్ ఐడియా ఆర్ థాట్ (చెడు తలంపు) కలిగిన వెంటనే "అం అట్లా కాదులే. (ఇట్ షల్ నాట్ హేపెన్) అనిపించేది. అదే సమయంలో ఇన్నర్ వాయిస్ ఇలా అనేది "నిన్ను గైడ్ చేస్తున్నది నేనే. (ఇట్ ఈజ్ ఐ దట్ గైడ్ యూ) భయం లేదు.

చెడు ఏమియు జరగదు. నిన్ను నేను కనిపెట్టి చూస్తున్నాను. యోగ ప్రిన్సిపాల్‌కు విరుద్ధమైనదేదీ జరుగదు. అనవసరంగా చెడుగా ఆలోచించవద్దు."

గతంలో అప్పుడప్పుడు నాకు ఇలాంటి ఆలోచనలు వస్తుండేవి. "నేను నిర్భాగ్యుడిని. ఆస్థిపాస్తులు లేవు. రూపం, ఉన్నత విద్య లేవు. ఇలాంటి నన్ను నా భార్య ప్రేమతో ఆదరించునో లేదో!" తక్షణమే యిన్నర్ వాయిస్ యిలా చెప్పేది.

"నాయనా! అలా అనుకోవద్దు. ఇదివరలో ఒకసారి చెప్పానుగా! ఆమె దైవకృప అపారముగా కల వ్యక్తి. నీవూ

అలాంటివాడివే! నీవు భయపడుతున్నట్లు ఆమె అలాంటిది కాదు. ఆమె ద్వారా నీవు పూర్ణత్వము సాధించగలవు. (ఆమె నీ ఒరిజినల్ హాఫ్ అని భావము)".

ఒక్కొక్కసారి అలాంటి ఆలోచనలు నాలో రూపుదిద్దుకొనకముందే ఇన్నర్ వాయిస్ నుండి జవాబు వచ్చేది.

"ఇప్పుడు రాత్రయింది. నేను ఇంటిలో లేను కదా! నా భార్య ఒంటరిగా నిద్రపోతుంటే దొంగలు పడుతారేమో!" ఈ ఆలోచన రాగానే ఇన్నర్ వాయిస్ యిలా మందలించేది.

"ఏమి నీకు నాపై నమ్మకము లేదా! నేను ఎల్లప్పుడు నిన్ను కనిపెట్టి చూస్తుంటాను అని చెపుతున్నా కూడా మళ్ళీ అలా ఆలోచిస్తావెందుకు?" అంతా విని నోరు మూసుకునేవాడిని.

ఇల్లు చేరిన తరువాత ఉండబట్టలేక వెరిఫై చేసేవాడిని. ఆమె ఒంటరిగా వుంటే రాత్రిళ్ళు ప్రక్క ఇంటామె తోడుగా ఉండేదట, ఏ భయము లేక గాఢంగా నిద్రపోయేదట.

నిద్రకు ముందు మాస్టర్‌గారిని గురించి ఆలోచిస్తూ హాయిగా నిద్రపోతే కలలో మాస్టర్‌గారు కనబడేవారట.

ఇన్నర్ వాయిస్ నాకు 'రక్షకుడు' (గార్డియను)గా ఉండి, అమంగళము ప్రతిహతమగుగాక, అనుచు గైడ్ చేసేది.

నిరాశతో క్రుంగిపోయి దీనస్థితిలో నున్నపుడు 'ఇన్నర్ వాయిస్' సందర్భానుసారంగా, తండ్రిగా, ఆప్తమిత్రునిగా, సలహాదారుగా వ్యవహరించి ఓదార్చటమో, మందలించటమో,



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 43

ఉత్సాహపరచటమో చేసేది. అనవరతము కొండంత అండగా వెన్నుతట్టి నిలిచేది.

బెజవాడలో ఒకసారి లంకంత ఇంట్లో ఒంటరిగా చాపమీద ధోవతి పరచుకొని, లెడ్జర్ పుస్తకాలు తలగడగా, చీకటి గదిలో పడుకొని, నన్ను గురించి, నా దీనస్థితిని గురించి, సంసార సమస్యలను గురించి ఆలోచించటము మొదలుపెట్టాను.

మాస్టర్‌గారిమీద బాగా కోపం వచ్చింది. హృదయంలో నీరవ నిశ్శబ్దము (డెడ్ సైలెన్స్). అకస్మాత్తుగా ఒక్కటేమాట "సహనం" వినిపించింది. మళ్లీ నా లోపల, బయటా అంతా నిశ్శబ్దము. నేను అదే స్థాయిలో సహనం అంటావేమిటి? (వాట్ పేషెన్స్!) అని గద్దించాను. ఇన్నర్‌వాయిస్, నేనేమో చెప్పినమాట వినకుండ అల్లరిచేస్తూ, ఎదురు తిరిగినట్లు మాట్లాడేది. ఒక్కొక్కసారి ఈ వాయిస్ నన్ను అనునయిస్తూ-

"నాయనా! ఎందుకు బాధపడతావు? నేను నిన్ను కనిపెట్టి చూస్తున్నానుగదా! గైడ్ చేస్తూనే ఉంటిని. ప్రస్తుతానికి ఓర్పు వహించు. ముందు ముందు నీవు సుఖపడే రోజులున్నవి. ఈ స్టేజిలో నీవు యిదంతా అనుభవించటమే మంచిది" అనేది.

బదులుగా నేను – "నీవు నన్ను ఇక్కడ ఉంచటం ఎందుకు? ఏదో ఒక ఉద్యోగం చూపిస్తే హాయిగా ఉండేవాడిని గదా! నాకు ఈ శ్రమ, మనోవేదన తప్పేవిగదా!" అని నిష్టూరమాడేవాడిని.

'ఇన్నర్ వాయిస్'. కాస్త దిగివచ్చి బుజ్జగించే ధోరణిలో "ఇదిగో చూడు! నేను నీకు ఏమి తక్కువ చేశానని నన్ను నిలవదీస్తున్నావు? భోజనము, ఉచిత గృహవసతి, ఇష్టమైనపుడు వినోదము కొరకు ఏదైనా సినిమాకో, డ్రామాకో, పోయే అవకాశము – అన్నీ సమకూర్చాను గదా! ఇంకా ఏమిటి నీ బాధ? నిన్ను నేను ఏవిధంగా అశ్రద్ధ చేశాను? ఇంత చేసిన నాకు, నీకొక జాబ్ ఇప్పించటం కష్టమా? నీ శరీరమున్నదే, అది నాది. (This frame of yours is mine) నీలో కొంత వర్కు జరగాలి. కొన్ని సవరణలు (Adjustments) జరగాలి. అందుకని, నిన్ను ఇక్కడ ఉంచవలసి వచ్చింది. కాస్త ఓపిక వహించావంటే, ముందు ముందు అంతా సుఖమే" ఇక నేనేమి మాట్లాడగలను.

ఇన్నర్ వాయిస్ నుండి వచ్చే సూచనలు మాటలు ఖచ్చితంగా, సూటిగా, క్లుప్తంగా, సందర్భోచితంగా ఉండేవి. ఒక్కొక్కసారి, నా సొదనంతా గంటసేపు నివేదించుకొంటే, ఆంగ్లములో ఒక్కటేంటే ఒక్కమాట జవాబు లభించేది.

సంసారమన్న తరువాత భార్యార్తల మధ్య ఏవో చిన్నచిన్న గొడవలుంటాయిగదా! ఎప్పుడయినా భార్య ఎగతాళిగా దెప్పిపొడిస్తే (Teasing) విసుగుపుట్టి ఇంకా అక్కడే ఉంటే, కోపంలో, కఠినముగా మాట్లాడతానేమో, అని మౌనంగా రంగమునుండి నిష్క్రమించేవాడిని. నేను కోపం వచ్చి



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 44

వెళ్లిపోయినానని అనుకొని, ఆమె ప్రేయర్ రూములో కూర్చొని నెం.1 చేసి నేను తిరిగి వచ్చి యధాప్రకారంగా ప్రేమతో పలకరించేలాగ చేయమని మాస్టర్‌గారిని వేడుకొనేది. ఆ సమయంలో 'ఇన్నర్ వాయిస్' మధ్యవర్తిగా మారి ఇలా సర్ది చెప్పేది. "చూడు పాపం నెం.1 చేస్తున్నది. (నెం.1 అంటే మాస్టర్‌గారి పేరులోని ప్రథమాక్షరములు (Initials) – అనగా "యం.యన్. సి.వి.వి. అని జపించటం) పోయి మాట్లాడరాదు? ఏమి తప్పు లేదుగా. ఈ మాత్రం Tease కాకుండా మనము రోజులు గడపగలమా" అని చెప్పేది.

నేను ఆ సలహా పాటించాను. నేను వెళ్ళి చూస్తే ఇన్నర్‌వాయిస్ చెప్పిన విధంగానే ఆమె మాస్టర్‌గారి ఫోటో ముందు కూర్చొని, శ్రద్ధగా నెం.1 చేస్తూ కనబడింది. ఇలా నాలుగయిదుసార్లు జరిగింది. ప్రతిసారి ఇన్నర్‌వాయిస్ చెప్పినట్లే జరిగింది. సాధకుని విషయంలో, 'ఇన్నర్ వాయిస్' ఏర్పడటం ఎంత రక్షణ!'

ఒకసారి సాధకులతో కలసి ప్రార్థన చేసుకుంటున్నాను. నా సంకల్పము లేకుండగనే, Friends ను touch చేయటం జరిగింది. ఒక మిత్రుని దగ్గరకు వచ్చేటప్పటికి 'వాయిస్' ఇలా చెప్పింది. "ఈ వ్యక్తి మోక్షము కొరకు తహతహ లాడుచున్నాడు." ఇది నిజమో కాదో తెలిసికొన తలచి ప్రార్థనానంతరము ఆ సాధకుడిని మాటలలోకి దించాను. నేనేమియు అడుగకుండగనే

అతడు “నాకు డబ్బు లేదు, సమస్యలున్నవి. అయితేనేమి? నాకు కావలసినవి ఇవి కావు. నాకు కావలసింది ‘మోక్షము’. ఈ విషయంలో కూడా ‘వాయిస్’ చెప్పింది కరెక్ట్ అయింది.

ఇంకొక విశేషము. సాధకులతో కలిసి ప్రార్థనలు చేసికుంటున్నప్పుడు, కొత్త కొత్త ప్రార్థనలు మనసుకొచ్చేవి. అవి కూడా చేసేవాళ్ళము. కాసేపయిన తరువాత వాయిస్ ఇలా అన్నది. “చూడు. నీవింకా ప్రార్థనలు చెపితే వారు చేయలేరేమో! "Plenty of Prana" ప్రాక్టీస్ చేసి ఇక ప్రార్థనలు ఆపండి” నేనలాగే చేసి,

కళ్ళు తెరచి చూద్దునుగదా – ఇద్దరు మిత్రులయితే ప్రార్థనలు చేయలేక మధ్యలోనే వెళ్ళిపోయారు. ఇద్దరేమో కూర్చుని చేయలేక పడుకొని చేసుకుంటున్నారు. కొందరు గోడకానుకొని సేద తీర్చుకుంటున్నారు. మిగతావారు ‘అమ్మయ్యా, ప్రార్థనలయి పోయినాయి, అనే భావనతో విశ్రాంతిగ పడుకొన్నారు. ఒకరిద్దరు నిద్రపోతున్నారు. అంతమందిలో ఒకరో ఇద్దరో కూర్చొని నమస్కారము చేస్తూ కళ్ళు తెరుస్తున్నారు.

అప్పుడప్పుడు కొన్ని సందేహాలు రేకెత్తినపుడు వానిని గురించి తీవ్రంగా ఆలోచించే వాడిని అలా చేయటంవల్ల మెదడుకు శ్రమ కలిగేది. అప్పుడు వాయిస్” లేనిపోని బరువెందుకు నెత్తికెత్తుకుంటావు “మనసుకు వచ్చే ప్రతి ఆలోచనను గురించి ఎందుకంత దీర్ఘంగ ఆలోచించటం లేనిపోని సందేహాలు నీకు” అనేది.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 45

ఎప్పుడయినా మాస్టర్‌గారిని గురించి (O.M.) వారిలో జరిగే వర్కింగ్‌ను గురించి సందేహాలు వస్తే, ఆ సమయాలలో మిక్కిలి Tension, మెదడుపై ఒత్తిడి కలిగేవి. ఇన్నర్ వాయిస్ అనేక విధాలుగా అనునయించేది, మందలించేది, ఉత్సాహ పరచేది, ఇలా చెప్పేది.

1) నీకు అంతా తెలియచేయబడుతుంది వేచియుండు.

(Every thing shall be revealed to you, wait).

2) నీకంటే కాస్తోకూస్తో తెలివిగలవాడనని అట్లా కాకపోతే, కనీసం నీ అంత తెలివిగల వాడిననన్నా నాకు పెద్దరికం ఇవ్వలేవా? నీవు అంతా అర్థము చేసుకొనే రోజు వస్తుంది తొందరపాటు వద్దు.

(Credit me atleast with as much intelligence as you have or a little more. You sall understand. Don't be hasty.)

3) ఏమిటి! నేను చెప్పేది అర్థము కావటంలేదా? నీనుండి ఏ విషయము దాచటం అంటూ ఉండదు.

(What is it, Can't you understand me? Nothing shall be hidden from you.)

4) ఇప్పటిదాకా నిన్ను గైడ్ చేస్తూనే ఉన్నాను కదా నా మార్గదర్శకత్వంలో నీకు నమ్మకము లేదా?

5) నీవు నన్ను అత్యంత గౌరవాభిమానాలతో చూస్తున్నావు. బాగానే వుంది. నేను అర్హుడయిన ఒక వ్యక్తిని (MN) ఎన్నుకొని

వానిద్వారా నా పని అనగా యోగ కార్యక్రమము (Programme for the fulfilment of Yoga) జరుపుకొనిపోతున్నాను. మరి నాపైన నీకుగల భక్తి, గౌరవము ఆ వ్యక్తిమీద కూడ ఎందుకు చూపవు?

("Why don't you pay the same to the object of my selection" meaning my MASTER M.N. through whom. He reveals himself.)

6) ఇలాంటి సందేహములెందుకు కలుగుచున్నవి అని అనుకొనవలసిన పనిలేదు. అవి అనుభవము (Experience) కొరకే.

ఒకటి రెండుసార్లు K.M. గారి ఫొటోవద్ద సాగిలపడి 'స్వామీ! ఎందుకిలా జరుగుచున్నది అని నివేదించుకోగానే నాలో నుండి "హలో బసవా! నేను ఇక్కడ ఉన్నాను. బయట కాదు నీ లోపల. ఇటు చూడు అని ఇన్నర్ వాయిస్ చెప్పింది.

ఒకసారి ఒక సాధక మిత్రుడు, నా సిగరెట్ పెట్టెలోనుండి ఒకటి తీసికొని, తాను అప్పుడు తాగుచున్న, తక్కువరకం సిగరెట్‌ని పారవేసి, ఇది త్రాగటం మొదలుపెట్టాడు. అంతేకాదు తరువాత తాగటానికి, నా పెట్టెలోనుండి మరి రెండు సిగరెట్లు తీసికొని జేబులో భద్రపరచుకొన్నాడు. ఇదంతా నేను గమనిస్తూనే ఉన్నాను. సామాన్యంగా ఇలాంటి విషయములో నేను ఉదారంగానే ఉంటాను. అయినప్పటికి సడెన్‌గా నాకు తెలియకుండానే ఒక Thought (ఆలోచన) వచ్చింది. "తన



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 46

దగ్గరవున్నా కూడా నాబోటివాని దగ్గర సూటిగా (Plain)గా అడిగి తీసికోవచ్చుగా. చాటుగా ఎందుకబ్బా తీసుకోవటం" కాని వెంటనే అలాంటి సంకుచితమైన ఆలోచన కలిగినందుకు నామీద నాకే కోపం వచ్చింది.

ఇన్నర్‌వాయిస్ కలగచేసికొని "ఏదో పోనిద్దూ. అబ్బ ఒక సిగరెట్ కోసం నీవిలా అనుకొంటే, నేను నీకు నెలకు రు.30/- ఇస్తున్నాను. (వచ్చే ఏర్పాటు చేశాను) మరి దాని సంగతేమిటి?" నేనేమి సమాధానము చెప్పేది? చెప్పలేక నోరు మూసుకొన్నాను.

నన్ను నిరాశ ముంచివేసినపుడు, సందేహాలతో సతమతమయ్యేటపుడు, 'ఇన్నర్ వాయిస్ ఇలా సమాధానపరచేది' దయచేసి, నేను నీలో జరిపే వర్కింగ్‌కు వ్యతిరేకమైన ఆలోచనలు రానీయవద్దు. అడ్డు తగలవద్దు, నీ శరీరము నాది. కొన్ని నూతన కేంద్రములు (సెంటర్సు) నీ శరీరములో ఏర్పాటు కావటం కోసమే ఇలాంటి వర్కింగ్ దీనికి నీవేమి అనుకోవద్దు."

డిశంబర్, 1933లో 'గురజాల'లో యోగ కాన్ఫరెన్స్ జరిగింది. కాన్ఫరెన్స్ తరువాత మాస్టర్‌గారు ఒంగోలు వెళ్ళిపోయారు. 'కాన్ఫరెన్' పూర్తి అయినా, మిత్రులమంతా అపరిమితంగా వేడి (Heat) feel అయ్యాము. అక్కడనుండే సరాసరి, "పాలెం" వెళ్లాలని నా సంకల్పము. నాకు రావలసిన మనియార్డర్ రావాలె. నేను పోవాలె. ప్రతిరోజు ఎదురుచూడటమే! 10 రోజులు ఇలాగే గడిచిపోయినవి. ఒక

రోజు ప్రార్థనలో ఇన్నర్‌వాయిస్ ఇలా దెప్పిపొడిచింది. "ఏమీ! ఇప్పటిదాకా నేనెప్పుడు, మాస్టర్‌గారి గైడెన్స్ ప్రకారమే నడుచుకుంటూ ఉంటాను అంటావుగదా! అన్ని విషయాలల్లో మాస్టర్‌గారి గైడెన్స్ కావాలా! మరి భార్య దగ్గరకు పోవటానికి ఏమి గైడెన్స్ అక్కరలేదా? ఎందుకు తొందరపడతావు? నేను ఇదివరకే చెప్పాను. నీ శరీరము నీదికాదు నాది. ఇంకా నీలో జరుగవలసిన వర్కింగ్ కొరకు నీ శరీరాన్ని తయారుచేస్తున్నాను.

నీ శరీరములో ఉన్నది నేనే. మనిద్దరము ఒకటేనన్న విషయము మరచిపోవద్దు. కాస్త నాకోసం (నా అవసరం) కోసం కొంత సుఖాన్ని వదులుకోలేవా? సాధకులు వారి హుందాతనము (Dignity) అనుకూలత (Convenience) హోదా (Rank) అన్నీ వదిలివేసి, మాస్టరుగారి సంకల్పము ప్రకారము ఎప్పుడు ఎక్కడికి వెళ్ళమంటే అక్కడకు పోవాలి.

నీవు ఇంకొక విషయం గమనించాలి. మానసికంగా ఒక రకమైన ఒత్తిడి (Pressure) ఉన్నప్పుడే, స్థూలశరీరములో కొన్ని నూతన నిర్మాములు (Mouldings) జరగాలి. నా పని నన్ను చేసుకొనిపోనియ్యి. నీవు, నీ భార్య కలిసి నా వద్దకు (ఒంగోలు) రావాలి. కావలసిన డబ్బు నేను సమకూరుస్తాను."

ఈవిధంగా మాస్టరుగారు యోగసాధకులను గైడ్ చేసేవారు. ఇలాంటి అనుభవములు (Experienjces) చెప్పాలంటే చాలా ఉన్నవి. ఇంకా ఎన్ని మిగిలి యున్నవో, సర్వజ్ఞుడయిన ఆ మాస్టర్‌గారికే తెలియాలి.



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 47

1934, మార్చి నాటికి నాలో హైయర్ వర్కింగ్ స్థిరపడింది. ఇప్పుడు ఇక ఆ వాయిస్ ఏమిటి? ఈ వాయిస్ ఏమిటి? - అనే తర్కానికి చోటులేదు. ఎపుడు వినిపించేది ఒక్కటే వాయిస్. అదే సెల్ఫ్ ఎడ్వయిజింగ్ కాలమ్. అదే ఇన్నర్ వాయిస్ (ఇన్నర్ వాయిస్ - అంతర్వాణి). ఈ వాయిస్ నా బాగోగుల బాధ్యతను పూర్తిగా తన అదుపులోనికి తీసుకొని, నా ఆలోచనలను సరిదిద్ది, నా నడవడిని మెరుగుపరచి, సత్యాన్ని తెలిసికొనే స్థితికి నన్ను చేర్చింది.

ఇప్పుడు నాకు ఏ అనుమానాలు లేవు. మాస్టర్‌గారు నాలో స్థిరపడినారని పూర్ణ విశ్వాసము కుదిరింది. వారు లోపలి నుండి మాట్లాడినా, నా ఎదురుగా స్థూలంగా ఉండి మాట్లాడుచున్న అనుభూతి నాకు కలిగేది. అయినప్పటికి ఒకటి రెండుసార్లు అంతా నిశ్శబ్దము, ప్రశాంతత వున్నా, నా మానసిక స్థితి, ఆలోచనలు గంభీరంగా మారిపోవటం జరిగింది. అది ఎలాగంటే....

ప్రాక్టీసు చేస్తున్నప్పుడు, Invocation names (సంకల్పపూర్వక ప్రార్ధనలు) చేసేటప్పుడు ఇలా అనిపించేది "ఇదేమిటి మాస్టర్‌గారు నాలోనే ఉన్నారు మరి నేనెవరిని ప్రార్థిస్తున్నాను? మాస్టర్‌గారు నా ఇన్నర్ సెల్ఫ్, హైయ్యర్ సెల్ఫ్. అంటే నేను నాలోని మాస్టర్‌గారిని (నన్నే) ప్రార్థిస్తున్నానన్న మాట. ఇది విచిత్రంగా ఉన్నదే" అని అనుకొనగానే, నాకు నవ్వు వచ్చేది. ఆ భావన క్షణమాత్రమే. ఆ తరువాత ఈ ఆలోచన

మాయమైపోయేది. అంటే ఒక క్షణకాలము, ద్వంద్వ భావము, అనగా నేను వేరు, నాలోని మాస్టర్ వేరు నేను ఆలోచన వర్క్ చేసిందన్నమాట. ఆ తరువాత అంతా మామూలే. ఇలాంటి అనుభవాలు కోకొల్లలు. అవి నాకే పరిమితము.

కాని ఈ సందర్భములో, కొందరు సాధక మిత్రులు, నాకు బాగా తెలిసిన కొందరు 'మీడియమ్స్' మాస్టర్‌గారి కరుణవల్ల నాలో జరిగే ఈ హైయర్ వర్కింగ్ తెలియకపోవటంవల్ల నేను మాస్టర్‌గారి మాదిరిగ నడుచుకుంటున్నానని (Behaving like Master), బుద్ధిపూర్వకముగా వారిని అనుకరిస్తున్నానని అనుకొనేవారు. నిజానికి ఇది అపోహ మాత్రమే సుమా!

మంచిది. ఎవరేమనుకుంటే ఏమి? నాలోని నా మాస్టర్ గారికి అంతా తెలుసుగదా! ఈ హైయర్ సెల్ఫ్ వర్కింగ్‌ను ఎవరయినా అనుభూతిద్వారానే గ్రహించగలరు కాని అన్యథా కాదు.

"అనేకమార్లు సెల్ఫ్ ఎడ్వయిజింగ్ కాలమ్ నుండి వచ్చే, ఈ ఇన్నర్ వాయిస్ సలహా (Advice), నాకు మాస్టర్‌గారికి, నా పత్నికి, గల అనుబంధాన్ని గురించిన విషయాలు బోధిస్తుంటే, అదే సమయంలో దీనికి నిర్ధారణగా (Verification) Thought visions - (ఆలోచనలు, దృశ్యములు, వానికి సంబంధించిన మాటలు, సంభాషణ, ఒకేసారి జరుగుట) వచ్చేవి. 1934, మే, జూన్, జూలై నెలలో వచ్చిన ఇలాంటి థాట్ విజన్స్‌ద్వారా



C.V.V. (M.B.S. Book).p65 Shreesai Graphics 1st Proof 48

మాస్టర్‌గారు నాకు అనేక హైయ్యర్ ట్రూత్స్ తెలియపరచారు (Revealed through practical experiences). దీనితో నాలో ఏ మూలనైనా మిగిలిన సందేహాలేమైనా ఉంటే అవి పటాపంచలైపోయినవి. నాలోనే మాస్టర్ గారున్నారు నేనే మాస్టర్ మాస్టరే నేను అనే స్థితి నిత్యానుభవంలో స్థిరపడింది.

మాస్టర్ నమస్కారమ్.